జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 5 సంచిక 276 | హైదరాబాద్, జులై 27 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00


# ఉచిత హామీలపై... సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

## పరిష్కారం చూపాలని కేంద్రానికి ఆదేశాలు




న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: మాకు ఓటు వేస్తే.. కరెంటు ఉచితం. ఈసారి మమ్మల్ని గెలిపిస్తే మీ పిల్లల ఫీజులు ఉచితం. నెలానెలా సరుకులను ఫ్రీగా ఇస్తాం.. బస్సుల్లో కూడా ఫ్రీగా జర్నీ చేయొచ్చు. ఎన్నికల సమయంలో ఇలాంటి ఫ్రీ స్కీమ్స్ పేర్లు బాగా వినిపిస్తాయి. ఫ్రీ..ఫ్రీ..ఫ్రీ.. అంటూ రాజకీయ నాయకులు ఉపన్యాసాలిస్తుంటారు. తీరా గెలిచిన తర్వాత.. కొన్నింటిని అమలు చేసి.. మిగతా వాటిని పట్టించుకోరు. ఇలాంటి ఉచిత హామీలు, పథకాలు దేశానికి మంచిది కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్టీల ఉచిత హామీలను ప్రశ్నించిన అత్యున్నత న్యాయస్థానం.. ఇది ఆందోళనకర అంశంగా పరిగణించింది. ఉచిత హామీలకు అడ్డకట్ట పడేలా పరిష్కారం కొనుగొనాలని కేంద్రానికి సుప్రీంకోర్టు ) ఆదేశించింది.ఎన్నికల సమయంలో అహేతుకమైన ఉచితాల వాగ్దానానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో న్యాయవాది, బీజేపీ నేత అశ్విని ఉపాధ్యాయ్ పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అలాంటి రాజకీయ పార్టీలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ పార్టీల ఎన్నికల గుర్తును స్వాధీనం చేసుకోవాలని, లేదంటే ఆ పార్టీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై జనవరి 25న సీజేఐ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం కేంద్రానికి, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఆ పిటిషన్‌పై మంగళవారం సుప్రీం కోర్టు మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఉచిత హామీలపై నిషేధం విధించే చట్టాన్ని ప్రభుత్వమే తీసుకురావాల్సి ఉంటుందని ఈసీ తరపున హాజరైన న్యాయవాది కోర్టుకు నివేదించారు. ఎన్నికల్లో ఉచిత వాగ్ధానాలు చాలా సీరియస్ అంశమని.. దీనిపై ఓ నిర్ణయం తీసుకునేందుకు కేంద్రం ఎందుకు ఆలోచిస్తోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ అంశంపై పరిష్కారం కోసం ఫైనాన్స్ ఫైనాన్స్ కమిషన్ సూచనలను కోరవచ్చో లేదో పరిశీలించాలని సూచించింది. ఇలాంటి ఉచిత హామీలపై ప్రభుత్వాలు దృష్టి సారించకపోతే.. మన ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలే ప్రమాదం ఉందని పిల్ వేసిన అశ్విని ఉపాధ్యాయ్ వాపోయారు. భారత ప్రభుత్వానికి ఆరున్నర లక్షల కోట్ల అప్పులున్నాయని.. ఉచిత హామీలను నియంత్రించకపోతే.. భారత్ కూడా శ్రీలంకలా మారే ప్రమాదముందని అభిప్రాయపడ్డారు.

# జంట జలాశయాలు ఫుల్..

### ఆందోళనలో అధికారులు

### హిమాయత్ సాగర్, గండిపేటలకు పోటెత్తిన వరద

### మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకలు బంద్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రభుత్వం యంత్రాంగం అప్రమత్తమైంది. హైదరాబాద్ లో కూడా కుండపోత వర్షం కురిసింది. వికారాబాద్, శంకర్‌పల్లి, పరిగి, షాబాద్, షాద్‌నగర్ ప్రాంతాలలో భారీ వర్షం పడింది. దీంతో జంట జలాశయాలకు భారీగా వరద నీరు చేరుతోంది. హిమాయత్ సాగర్ కు వరద నీరు పోటెత్తడంతో ఆరు గేట్లు మూడు ఫీట్ల మేర ఎత్తి నీటిని కిందకు విడుదల చేశారు. గండిపేటకు చెందిన రెండు ఫీట్ల మేర 6 గేట్లు ఎత్తి నీటిని వదిలారు. ప్రస్తుతం ఈ జంట జలాశయాలు నిండుగా మారడంతో అధికారులు టెన్షన్ కు గురవుతున్నారు. సందర్శకులకు ఎవరినీ అనుమతించడం లేదు. ఏకంగా కిలోమీటర్ దూరం లోనే నిలిపివేస్తున్నారు. అక్కడ భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మీడియాను కూడా జలమండలి అధికారులు అనుమతించడం లేదు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన జంట జలాశయాలు కావడంతో ఆచి తూచి నిర్ణయాలు తీసుకుంటున్నారు. నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని మంచి రేవుల విలేజ్ కు రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. అదే విధంగా మంచి రేవుల బ్రిడ్జి పైనుండి నీరు ప్రవహిస్తుండడంతో రాజేంద్రనగర్ నుంచి హిమాయత్ సాగర్ సర్వీస్ రోడ్డులో రాకపోకలను నిలిపివేశారు. మరోవైపు... హుస్సేన్‌సాగర్ నిండుకుండలా మారింది. సోమవారం ఫుల్ ట్యాంక్ లెవల్(ఎఫ్టీఎల్)కి సమానంగా నీళు వచ్చి చేరాయి. హుస్సేన్‌సాగర్ నీటి మట్టం 513.41 మీటర్లు కాగా, ప్రస్తుతం 513.40 మీటర్ల మేర నిల్వ ఉంది. ప్రస్తుతం 1,780 క్యూసెక్కులను బయటకు పంపుతున్నారు. ఉస్మాన్ సాగర్‌కు కాస్తా వరద తగ్గగా, ఆదివారం వరకు 8 గేట్లను ఓపెన్ చేసి నీటిని దిగువకు విడుదల చేశారు.

**మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకలు బంద్**

నగరంలోని జంట జలాశయాలకు వరద నీరు పోటెత్తుతోంది. నిండు కుండలా మారిపోవడంతో అధికారులు గేట్లను ఎత్తివేశారు. దీంతో వరద నీరు భారీగా మూసీ నదిలోకి వచ్చి చేరుతోంది. మూసీ నది కూడా ఉధృతంగా ప్రవహిస్తోంది. (మిగతా 7లో..)

# నేడు మళ్లీ ఈడీ ముందుకు సోనియా గాంధీ



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: నేషనల్ హెరాల్డ్ కేసులో రెండో సారి సోనియాను ఈడీ ప్రశ్నించింది. ఇవాళ దాదాపు 6 గంటలపాటు అధికారులు ప్రశ్నించారు. రేపు మళ్లీ విచారణకు రావాలని ఆదేశించారు. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ కు ఉన్న 90 కోట్ల రూపాయల అప్పును యంగ్ ఇండియాకు బదలాయించడంపై ఈడీ ప్రశ్నలు సంధించింది. యంగ్ ఇండియా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ గా ఉన్న సోనియాకు 38 శాతం వాటా ఎలా వచ్చిందన్న దానిపై కూపీ లాగారు. సోనియా స్టేట్ మెంట్ ను మొత్తం రికార్డు చేశారు. సోనియా వెంట ఆమె కుమార్తె ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఉన్నారు. సోనియా హెల్త్ కండీషన్ దృష్ట్యా ఈసారి కూడా ప్రియాంకను ఈడీ అధికారులు అనుమతించారు. రెండు రోజుల విచారణలో భాగంగా సోనియా గాంధీని 55 ప్రశ్నలు అడిగినట్లు ఈడీ అధికారులు తెలిపారు. సోనియా గాంధీపై ఈడీ విచారణను కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ తప్పుపట్టారు. దేశంలో ప్రజాస్వామ్య హక్కులు హరించపడ్డాయన్నారు. కక్ష పూరితంగా సోనియా గాంధీని విచారిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు బలవంతంగా రాహుల్ తోపాటు..75 మంది నేతలను అదుపులోకి తీసుకున్నారని విమర్శించారు. వీలైనంత త్వరగా ద్రవ్యోల్బణం, జీఎస్టీపై చర్చించాలన్నారు. సోనియా గాంధీ ఈడీ విచారణను నిరసిస్తే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలు చేసింది. కేరళ కన్నూరులో యూత్ కాంగ్రెస్ నేతలు రైళ్ల రాకపోకలను అడ్డుకున్నారు.

కక్షపూరితంగానే సోనియాను కేంద్రం విచారిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. మహారాష్ట్రలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఆందోళన చేశారు. నాగ్ పూర్ లో ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసాలకు పాల్పడ్డారు. రోడ్డుపై వాహనానికి నిప్పు పెట్టారు.

# నగరవాసులు అప్రమత్తంగా ఉండాలి

### జీహెచ్ఎంసీలో కాల్ సెంటర్ ఏర్పాటు



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులు నిండుకుండలా మారిపోయాయి. దీంతో ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీటిని కిందకు వదులుతున్నారు. బ్రిడ్జిల మీద నుంచి నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హైదరాబాద్ నగరంలో కూడా కుండపోతగా వర్షం కురవడంతో జంట జలాశయాలకు వరద పోటెత్తుతోంది. ఈ క్రమంలో.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మీ సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలకు ఏవైనా సమస్యలు ఏర్పడినప్పుడు జీహెచ్ఎంసీ లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నంబర్ 040-21111111 ను సంప్రదించాలన్నారు. కంట్రోల్ రూం 24 గంటల పాటు పని చేస్తుందని తెలిపారు. (మిగతా 2లో..)

# టాలీవుడ్ లో ఆగస్టు 1 నుంచి సినిమా షూటింగ్స్ బంద్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: ఆగస్టు 1 నుంచి సినిమా షూటింగ్స్ బంద్ చేస్తున్నట్లు సినీ నిర్మాతలు ప్రకటించారు. కరోనా తర్వాత చిత్ర పరిశ్రమలో చాలా మార్పులు వచ్చాయని, ఖర్చులు, రాబడికి పొంతన లేకపోవడంతో నిర్మాతలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు నిర్మాతలతో కూడిన ప్రొడ్యూసర్స్ గిల్డ్ తెలిపింది. ఈ పరిస్థితుల్లో సినిమాలను విడుదల చేసి తీవ్ర నష్టపోతున్నామని, అందుకే సానుకూలమైన వాతావరణాన్ని తీర్చిదిద్దేందుకు నిర్మాతలంతా స్వచ్ఛందంగా ఆగస్టు 1 నుంచి సినిమా షూటింగ్స్ నిలిపివేస్తున్నట్లు గిల్డ్ ఒక ప్రకటనలో వెల్లడించింది.సమస్యలన్ని కొలిక్కి వచ్చే వరకు సినిమా షూటింగ్స్ బంద్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. అయితే ఈ బంద్ పై తెలుగు నిర్మాతల మండలి నుంచి ఎలాంటి అధికారికంగా ప్రకటన రాలేదు. నిన్నటి వరకు సినిమా షూటింగ్స్ బంద్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని నిర్మాతల మండలి అధ్యక్షుడు సి.కళ్యాణ్ తెలుపగా... ప్రొడ్యూసర్స్ గిల్డ్ అధికారికంగా సినిమా షూటింగ్స్ బంద్ చేస్తున్నట్లు ప్రకటించడంతో ఈ అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. కాగా, రేపు ఈ విషయంపై నిర్మాతల మండలి సమావేశం కానుంది. ఈ మీటింగ్? తర్వాత పూర్తిగా క్లారిటీ రానుంది.



### వర్షాలు..వరదలపై జిల్లా కలెక్టర్లతో సోమేశ్ కుమార్ టెలీ కాన్ఫరెన్స్

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: హైదరాబాద్ నగరంలో ఎడతెరిపి లేకుండా పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి..దాంతో రాష్ట్రంలో వర్షాలు, వరదలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంటువ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్లకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సహాయ, పునరావాస (మిగతా 2లో..)


## పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)

(A Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004

https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా!

జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,పూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5. డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేవరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.

ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.

అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## బీసీ గురుకులాల నుండి పూలే పేరు తొలగించాలన్న ఆర్.కృష్ణయ్య తక్షణమే క్షమాపణ చెప్పాలి

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్**




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): మహాత్మా జ్యోతిరావు పూలే పేరును బీసీ గురు కులాల నుంచి తొలగించాలని అనుచిత వాఖ్యలు చేసిన ఆర్. కృష్ణయ్య (జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపి, రాజ్యసభ – వైఎస్సార్సీపీ)వెంటనే బీసీ సమాజానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలి. లేని పక్షంలో నేడు ఆర్.కృష్ణయ్య ఇల్లును ముట్టడి చేస్తామని తెలిపారు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ఇకనైనా బీసీలు,బీసీ మేధావులు,బీసీ ఉ ద్యమకారులు ఆలోచించాలన్నారు . మహాత్మా జోతిరావు పూలే భారతదేశంగర్వించదగ్గ మహనీయుడని,ఆయన పేరుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉండగానే ఆనాటి బీసీ సంక్షేమశాఖ మంత్రి బస్వరాజుసారయ్య సారధ్యంలో బీసీ గురుకులాలుగా వున్న విద్యా సంస్థకు మహాత్మా జోతిరావు పూలే బీసీ గురుకులాల సొసైటీగా నామకరణం చేయడం జరిగిందని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రపంచ మేధావి. డా? బి.ఆర్. అంబేద్కర్ ఒక పెద్దబహిరంగ సభలో ప్రసంగించారని, ప్రాచీన కాలంలో గౌతమబుద్ధుడు, మధ్య యుగాలలో సంతు కబీర్, ఆధునిక యుగంలో మహాత్మాజ్యోతిరావు పూలే నాకు గురువులు అని గర్వంగా చెప్పుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ. మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలుచదువుకోవాలని 1845 ప్రాంతంలోనే 36 బాలికల పాఠశాలలు, 100 వరకు బాలుర పాఠశాలలు, బాలికల పాఠశాలలకు మాతాసావిత్రిబాయి పూలే ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. ఇన్ని విద్యాసంస్థలకు పూలే ప్రాతినిధ్యం వహించి, ఈ దేశంలో బడుగుబలహీనవర్గాలకు విద్యను అందించాలని, ముఖ్యంగా స్త్రీ విద్యను అధిక ప్రాధాన్యతతో ప్రోత్సహించి, కొన్ని వేల మంది ఉపాధ్యాయులను తయారు చేసిన మహనీయుడు మన మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే పేరును గురుకులాలలో పెట్టడం వలఐక్యత దెబ్బతింటుందని ఆర్.కృష్ణయ్య వాఖ్యానించడం ఆయన 48 సంవత్సరాల ఉద్యమ చరిత్రకు మాయనిమచ్చ అని పేర్కొన్నారు. ఆర్. కృష్ణయ్య బహుజన బీసీ భావాజాలంతో కాకుండా అగ్రకుల భావాజాలంతో సంఘం నడపడం వల్లనే ఇలాంటివ్యాఖ్యలు చేస్తున్నారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం భావిస్తోందని,ఆర్.కృష్ణయ్య సొంత ఊరిలో "దొర, పటేలా" అనిపిలిపించుకోవడమే ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. ఆర్. కృష్ణయ్య సొంత ఎదుగుదల కోసం 2014లో బీసీ ఉ ద్యమాన్నిచంద్రబాబునాయుడుకి తాకట్టు పెట్టారని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని సమైక్యాంధ్రవాదుల, ఆంధ్రా పెత్తందార్ల కాళ్ల ముందుతాకట్టు పెట్టారని,దానికి ప్రతిఫలమే ఈనాడు ఆయన అనుభవిస్తున్న రాజ్యసభ. అదేవిధంగా 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ ముందు మోకరిల్లి, మళ్లీ బీసీ ఉద్యమాన్ని ఆ పార్టీకి తాకట్టు పెట్టగా,దానికి ప్రతిఫలంగా మిర్యాలగూడ ఎమ్మెల్యేసీటు, కోట్ల రూపాయల చందాలు వచ్చాయని ఆరోపించారు. 2014లో 55 లక్షలుగా వున్న ఆయన ఆస్తి 2018కి వచ్చే సరికి అమాంతంగా 200రెట్లు పెరిగి, 100 కోట్లు దాటింది. బీసీ ఉద్యమకారులు ఒక్క విషయం ఆలోచించాలని మహానుభావులువారి ఆస్తులను, వారి కుటుంబాలను సర్వస్వం త్యాగం చేసి ఈ సమాజం కోసం పనిచేసి జీవితాలను కోల్పోయారని. కానీఆర్.కృష్ణయ్య కి మాత్రం పదవులు వరించాయి. ఆస్తులు వచ్చాయి.. ఇదెట్లా సాధ్యం. దీనిపై ఆర్.కృష్ణయ్య వివరణ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా వుంది అని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు పలువురు బహుజన నాయకులు పాల్గొన్నారు.

## వర్షాలు..వరదలపై జిల్లా కలెక్టర్లతో సోమేశ్ కుమార్ టెలీ కాన్ఫరెన్స్

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాల్లో పాల్గొనాలని చెప్పారు. ఉస్మాన్, హిమాయత్ సాగర్లకు వరద అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు.జలాశయాలు, చెరువులకు గండ్లు పడకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు, వంతెనలు తెగిన మార్గాల్లో ప్రమాదాలు జరగకుండా చూడాలని సీఎస్ ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్లో రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియా, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, అడిషనల్ డీజీపీ జితేందర్, ఫైర్ సర్వీసుల డీజీ సంజయ్ జైన్, జీహెచ్ఎంసీ కమీషనర్ లోకేష్ కుమార్, దక్షిణ మండలం విద్యుత్ పంపిణి సంస్థ సీఎండీ రఘుమా రెడ్డి, ఉత్తర మండలం విద్యుత్ పంపిణి సంస్థ సీఎండీ గోపాల్ రావు పాల్గొన్నారు.

## నగరవాసులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు...
ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ల నుంచి నీటి విడుదల చేస్తున్న నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి అధికారులు పరిస్థితులను పరిశీలించి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, మూసీ నదికి వరద ఉధృతి పెరిగే అవకాశం ఉ న్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని వసతులు కల్పించాలని సూచించారు.

# విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలి




మధిర జులై 26 ప్రజా పాలన ప్రతినిధి ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మెస్ చార్జీలను పెంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు మంగళవారం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ మధిర నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మధిర హరిజనవాడ స్కూల్ విద్యార్థులు తో కలిసి మధిర పట్టణంలో భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ రాంబాబుకి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు ఐదు సంవత్సరాల నుంచి మెస్ చార్జీలు పెంచకపోవడం వల్ల నాణ్యమైన భోజనం అందటం లేదన్నారు. పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని ఎన్నో సందర్భంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేసినా ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించడం లేదన్నారు. ప్రజల ప్రజాధనాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ కాలేశ్వరం సచివాలయం నిర్మాణాల పేరుతో వృధా చేస్తున్నారని ఆయన విమర్శించారు పాఠశాలలు ప్రారంభించి రెండు నెలలు అవుతున్నా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించకపోవడం వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మెస్ చార్జీలను పెంచాలని పాఠ్యపుస్తకాలను ఇవ్వాలని ఖాళీగా టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మేరా ఉగ్గం సురేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు మొండితోక లక్ష్మణ్ మండల కన్వీనర్ గురిజాల నవీన్ వెంకట్ స్వాతి మౌనిక వేదన దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి: రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్



మంచిర్యాల బ్యూరో, జులై 26, ప్రజాపాలన :18 సం॥లు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా అధికార యంత్రాంగం విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాన్ రాజ్ అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటరు జాబితా రూపకల్పన, గరుడ యాప్ వినియోగంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 18 సం॥లు నిండి ప్రతి ఒక్కరి వివరాలను ఓటరు జాబితాలో నమోదు చేయాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న ఆవశ్యకత, ప్రాధాన్యతను వివరించి అర్హత గల ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో ఓటర్ల నమోదుకు జనవరి 1వ తేదీని ప్రామాణికంగా తీసుకోవడం జరిగేదని, ఈ సంవత్సరం నుంచి జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకుంటూ 18 సం॥లు వయస్సు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జాబితాపై ఆగస్టు 4 నుంచి అక్టోబర్ 24వ తేదీ వరకు ప్రీ రివిజన్ నిర్వహించి నవంబర్ 9వ తేదీన ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని సదరు జాబితాపై అభ్యంతరాలను స్వీకరించాలని తెలిపారు. ఆగస్టు 1వ తేదీ నుండి ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వద్ద నుంచి ఆధార్ వివరాలు సేకరించాలని, ఆధార్ వివరాలు అందించడం ఐచ్ఛికం మాత్రమేనని, ఓటర్ల ఆధార్ వివరాలు లీక్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ – ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి వరుణ్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్యామలాదేవి. ఎన్నికల డి.టి. శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, జూలై 26, ప్రజాపాలన :రైస్ మిల్లర్లు ప్రభుత్వం కేటాయించిన వరిధాన్యం లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయం లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న వరిసాగుకు అనుగుణంగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని తెలిపారు., రోజువారిగా కనీసం 8 వేల మెట్రిక్ టన్నులకు తగ్గకుండా ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, రైని మిల్లుల సామర్థ్యం, పరిస్థితిని బట్టి యూనియన్లు వారికి తగు లక్ష్యాలను కేటాయించాలని తెలిపారు. ఉపయోగకరంగా ఉన్న గన్నీ సంచులను వినియోగిస్తూ అవసరమైన మేరకు నూతన గన్నీ సంచుల కొరకు తగు ప్రతిపాదనలు తయారు చేసి అందించాలని తెలిపారు. జిల్లాలో 89 రైస్ మిల్లులు ఉండగా ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రెండు రైని మిల్లులలో వరదనీరు చేరిందని, వరద కారణంగా దెబ్బతిన్న రైస్ మిల్లుల వివరాలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమకుమార్, రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు నల్మాను కాంతయ్య, రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహా ఆహ్వాన పత్రిక

### గిఫ్ట్ గా గోడ గడియారాలు పంపిణీ



మధిర జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి మధిర మండలంలో రొంపిమల్ల, మల్లారం, జాలిముడి, రామచంద్రాపురం గ్రామాల్లో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లిశ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలి కుమార్తె వివాహం సందర్భంగా ఖమ్మం నందు ఆగస్టు 17వ తేదీన జరిగే రిసెప్షన్ కార్యక్రమానికి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించాలని వివాహ ఆహ్వాన పత్రిక మరియు గిఫ్ట్ గా గోడ గడియారాలను ఆయా గ్రామాల సర్పంచ్ లకు, ఎంపిటిసి లకు మరియు గ్రామస్థులకు పంపిణీ చేసిన టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు లిడా.కోట రాంబాబుఈ కార్యక్రమంలో టీఆరెఎస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు , వేమిరెడ్డి లక్ష్మారెడ్డి , కటికల సీతారామిరెడ్డి , వెంకట్రామిరెడ్డి , శ్రీనివాసరెడ్డి , వెంకట్రామయ్య , మందడపు రామకృష్ణ , పీర్ సాహెబ్ , నలమల్ల సురేష్ , నాలమల్ల గోపి , కృష్ణారెడ్డి , నరసింహారావు మరియు గ్రామస్థులు మరియు శ్రీనన్న అభిమానులు, నాయకులు పాల్గొన్నారు

## అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న కార్పొరేటర్ మన్నే కవిత గోవర్ధన్ రెడ్డి...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారం గా పేరుగాంచిన కట్ట మైసమ్మ సన్నిధి లో మంగళవారం అన్నదానం నిర్వహించారు వెంకటేశ్వర కాలనీ కార్పొరేటర్ మన్నే కవిత గోవర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ నియోజకవర్గం టి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఇరువురు భాగస్వాములు అయ్యారు. 45 సంవత్సరాల క్రితం మొదలైన ఈ ఆలయ ప్రస్థానం ప్రతి ఏటా వేల సంఖ్యలో నగర నలుమూలల నుండి భక్తులు ఈ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఆలయ ప్రత్యేకత భక్తులు కోరిన కోరికలు నెరవేర్చడంతోపాటు ఆషాడ మాసంలో జరిగే బోనాల పండుగ ఉత్సవాల్లో అలారం బండి అన్నదానం ప్రత్యేకంగా నిలుస్తుంది ఇక్కడ నివసించే స్థానిక ప్రజలు సుమారు వేల సంఖ్యలో ఈ ఆలయాన్ని దర్శించుకోవడానికి వస్తూ ఉంటారు.స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ సహకారంతో భక్తులు అధిక సంఖ్యలో భాగస్వాములై ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇక్కడ వంటలు చేసుకుని పదిమందికి భోజనాలు పెట్టి మొక్కు చెల్లించుకుంటారు.మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ప్రజలతోపాటు వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉందని కన్నుల పండుగలు జరిగిన కట్ట మైసమ్మ బోనాల ఉత్సవాల్లో ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆలయ చైర్మన్ మెట్టు రాజేష్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మెట్టు రాజేష్ యాదవ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఆలయ ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్,తదితరులు భాగస్వాములయ్యారు.

## జెడ్పీటీసి నిత్య నిరంజన్ రెడ్డి రంగాపూర్ గ్రామానికి 3.45 లక్షలు చెక్కు అందజేత



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీం పట్నం నియోజకవర్గముమంచాల మండలము రంగాపుర్ గ్రామములోని డి అజయ్ బాస్ ఇంటి వద్ద నుండి మోహన్ రెడ్డి ఇంటి వరకు 3.45 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు ప్రొసీడింగ్స్ను మంచాల మండల జెడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్ రెడ్డి 2 వ వార్డు మెంబర్ జంగయ్య కి అందించటం జరిగింది,అదేవిధముగా చీదేడ్ గ్రామములో మల్లారెడ్డి ఇంటి నుండి బస్సు పాండు ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కొరకు మోర చరణ్ కి 3 లక్షల రూపాయల ప్రొసీడింగ్ ఇవ్వటం జరిగింది ,ఈ కార్యక్రమములో నగేష్ ,గోవర్ధన్ రెడ్డి ,లింగం పాల్గొన్నారు

## మండలంలో రెండో రోజు కొనసాగుతున్న వీఆర్ఏల నిరవధిక సమ్మె



ఎర్రుపాలెం జులై 26 ప్రజాపాలన ప్రతినిధి :ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ 2020 సెప్టెంబర్ 9వ తారీఖున కొత్త రెవెన్యూ చట్టం అమలు చేస్తున్నప్పుడు వీఆర్ఏలకు పే స్కేల్ ఇస్తామని, అర్హులైన వారికి ప్రమోషన్ ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ రెండు సంవత్సరములు గడుస్తున్నా నేటి వరకు అమలు చేయని ప్రభుత్వం. వివిధ దశల్లో కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్షలు, కలెక్టరేట్ ముట్టడి చేసి ఉన్నాము. అయినా ప్రభుత్వం వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింప చేయలేదు. దానిని అనుసరించి రాష్ట్ర వీఆర్ఏల జేఏసీ కమిటీ పిలుపుమేరకు ఈ నెల 25 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునివ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి వీఆర్ఏలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలె మండలం వీఆర్ఏలు పాల్గొన్నారు.

## విజయ్ దివాస్ పురస్కరించుకొని ఎభివిపి అదర్యంలో క్విజ్ పోటీలు



జన్నారం, జూలై 26, ప్రజాపాలన: విజయ్ దివాస్ పురస్కరించుకుని ఎబివిపి అదర్యంలో క్వీజ్ పోటీలు నిర్వహించడం జరిగిందని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు పందిరి మనీష్ అన్నారు, మంగళవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల శాఖ ప్రతి పాఠశాలలో క్వీజ్ పోటీలలో ఉత్తీర్ణులు అయిన వారిని మండల స్థాయి క్విజ్ పోటీలకు క్వాలిఫై చేయడం జరిగిందని అయన తెలిపారు, ఈ కార్యాక్రమంలో మండల ఎబివిపి నాయకులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కోరట్లగూడెం లో డెంగ్యూ కేసు నమోదు

### గ్రామాన్ని సందర్శించిన అధికార యంత్రాంగం..



పాలేరు జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి మండలం లోని కోరట్లగూడెం గ్రామంలో డెంగ్యూ కేసు నమోదైంది. ఇటీవల ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓ వ్యక్తి కి డెంగ్యూ బారినపడ్డారు.విషయం తెలుసుకున్న నేలకొండపల్లి ఎంపీడీఓ కె. జమలారెడ్డి, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ లు మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. బాధితుడు తో మాట్లాడి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ఆరోగ్యశాఖ అధికారులు అన్ని వీధుల్లో బ్లీచింగ్ చల్లించి. మురుగు కాల్వల్లో ఆయిల్ బాల్స్ ను వదిలారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ లో అప్రమతత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చలకూరి జ్యోతి, కార్యదర్శి బుర్రా లింగరాజు, ఏఎన్ఎం. ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## ముంపు నీటి నిల్వలను తరలించేందుకు చర్యలు

### ముంపు ప్రాంతం ను పరిశీలించిన సాగర్ కెనాల్ డీఈఈ మధు.





పాలేరు జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లిమండలం లోని రాజేశ్వరపురం గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద ఉన్న ముంపు నీటిని తరలించేందుకు చర్యలు చేపట్టారు. మంగళవారం సాగర్ కెనాల్ డీఈఈ మధు, సర్పంచ్ దండా పుల్లయ్యలు సందర్శించారు. నీటి తరలింపు ప్రత్యామ్నాయం గురించి, తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండా పుల్లయ్య మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇళ్ల బాధితుల కు నష్టం జరగకుండా చూడాలన్నారు. పై నుంచి వచ్చే వరద ను సాగర్ కెనాల్ లోకి వదిలే పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. లేని పక్షంలో డబుల్ వద్ద నీళ్లు నిల్వ ఉండటం వలన ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా నిబంధనల మేరకు పనులు చేపట్టే అంశం ను జిల్లా అధికారులకు తెలియజేస్తానని డీఈఈ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ కెనాల్ జెఈ ప్రవీణ్. మాజీ ఎర్ర బోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వరపురం కోపరేటివ్ సొసైటీలో అసిస్టెంట్ రిజిష్టార్ విచారణ..



పాలేరు జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి : నేలకొండపల్లిమండలం లోని రాజేశ్వరపురం సోసైటీ లో యూరియా మాయం పై విచారణ మరోమారు చేపట్టారు. సోసైటీ ఉపాధ్యాక్షుడు రవీందర్ యూరియా 108 బస్తాలు మాయమైన్నట్లు డీసీఓ కు ఈ నెల 23 న ఫిర్యాదు చేశారు. కాగా 24 న సీనియర్ ఇన్సెపెక్టర్ శంకర్ విచారణ చేశారు. కాగా విచారణ ఏకపక్షంగా జరిగిందని, తనకు సమాచారం ఇవ్వకుండా విచారణ చేశారని సదరు సొసైటీ ఉపాధ్యాక్షుడు రవీందర్ మరోమారు డీసీవో కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె. కిషోర్ విచారణ చేపట్టారు. స్టాక్ ను, రికార్డులను పరిశీలించారు. సిబ్బందిని, సొసైటీ ఉపాధ్యాక్షుడు రవీందర్ ను. పాలకవర్గం సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. నివేదిక ను డీసీవో కు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సహకార ఇన్సెపెక్టర్ శంకర్. సోసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, డైరెక్టర్ లు దండా రంగయ్య,పుసులూరి శ్రీనివాస్, నాగరాజు, వీరభద్రయ్య, సీఈవోయం వీరబాబు, మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ని అరెస్టు చేయడం చాలా దారుణన మైన చర్య :బచ్చలకూరి నాగరాజు..



పాలేరు జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి వెూడీ పాలన చూస్తుంటే ఒక నియంత హిట్లర్ పాలన చూసి న్నట్టుంది ఈ అక్రమ అరెస్ట లు కాంగ్రెస్ ప్రభంజనాన్ని అవలేవు.. బీజేపీ ఓటమి భయంతో ఈ డీ కేస్ లు పెట్టి వేధిస్తోంది పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఏఐసీసీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారి ఈ.డి ద్వారా దాడులు చేయిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ని అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం..

# వరుణ దేవా... శాంతించు

### భారీ వర్షాలతో వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి

### పంట పొలాలు నీట మునిగి సర్వనాశనం

### ఉప్పొంగి ప్రవహించే వాగులతో ప్రజల రాకపోకలు బంద్

### డిప్యూటీ సీఈవో సుభాషిని ఎంపీడీవో సత్తయ్య ఎంపీఓ నాగరాజులు అవగాహన కల్పిస్తూ గస్తీ ఏర్పాటు





వికారాబాద్ బ్యూరో 26 జూలై ప్రజా పాలన : దంచి కొడుతున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎటు చూసినా నీటిమడుగులే దర్శనమిస్తున్నాయి. కాలు గడప దాటే పరిస్థితి లేదు. ఎడతెరిపలేని వర్షాలతో నిత్యవసరాలు నిండుకున్నాయి. చిన్నారులు వృద్ధులు పలు జబ్బులతో అల్లాడుతున్నారు. మందులు తెచ్చుకోవడానికి కూడా వరుణుడు నసేమిరా అని గుడ్లురుముతున్నాడు. రాత్రి వేళలో ఆదమర్చి నిద్రపోతే వరదతో ఆగమాగం అవుతున్న ప్రజలు. లోతట్టు ప్రాంతంలో నివసించే ప్రజల కష్టాలు వర్ణనాతీతం. ఎప్పుడు వరద నీళ్లు ఇండ్లలోకి వస్తాయోనని భయం గుప్పెట్లో బిక్కు బిక్కు మని బతుకుతున్నారు. కూలిపోయే దశలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న ప్రజల కష్టాలు ఆగమ్య గోచరం. అధికారులు ప్రజాప్రతినిధులు ఎంత నచ్చచెప్పిన తమ ఇళ్లను వదిలి ఆవాస కేంద్రాలకు రాలేకపోతున్నారు. వికారాబాద్ మండల పరిధిలోని నారాయణపూర్ ఎర్రవల్లి గ్రామాలను పర్యటించిన డిప్యూటీ సీఈవో సుభాషిని ఎంపీడీవో సత్తయ్య ఎంపీ ఓ నాగరాజు లు క్షేత్రస్థాయిలో వరద ఉధృతిని పరిశీలించారు. ఎర్రవల్లి గ్రామ ప్రవేశ ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న రెండు చెరువులను ఒకే చెరువుగా మార్చిన వరద. అత్యవసర పని ఉన్నా కూడా చెరువును దాటే సాహసం చేయలేకపోతున్న ఎర్రవల్లి గ్రామ ప్రజలు. గ్రామంలోని ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి అనుమతి నిరాక నిరాకరిస్తున్న అధికారులు. నారాయణపూర్ గ్రామ సమీపంలోని వాగు ఉగ్రరూపం దాల్చింది. వాగు జోరుగా ప్రవహిస్తుండడంతో పూర్తిగా రాకపోకలు నిలిచాయి. వరుణ దేవా ఇక శాంతించు చాలు ఇప్పటికే పంట నష్టం తీవ్రంగా జరిగింది. జబ్బులతో బాధపడుతున్న చిన్నారులు వృద్ధులకు మందులు తెచ్చి ఇవ్వలేకపోతున్నారు. ఇంట్లో నిత్యవసరాలు నిండుకున్నాయి. మరో రెండు రోజులపాటు వర్షాలు కురువనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికతో ప్రజలు మరీ భీతిల్లుతున్నారు.

## సర్వే నంబర్ 211 201 204 లో 380 ఎకరాల ప్రభుత్వ భూమి సాగు చేస్తున్న 3 గ్రామాల రైతులకు అసైన్డ్ పట్టాలు ఇవ్వాలి



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి :సర్వే నెంబర్ 211 201 204 లో వున్నా 380 ఎకరాల ప్రభుత్వలో భూమిలో వేసిన బోర్లు పంటలు భూములను పరిశీలించిన అనంతరం తెలంగాణ రైతు జిల్లా అధ్యక్షులు బి మధుసూదన్ రెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ మాట్లాడుతూయాచారం మండలం పరిధిలోని నందివనపర్తి ఓంకారేశ్వర దేవాలయం భూమి సుమారుగా 1400 ఎకరాల భూమిని తరతరాలుగా నందివనపర్తి తాటిపర్తి కుర్మిద్ద సింగారం రైతులు సాగు చేస్తూ కౌలు చెల్లిస్తున్నారు. గత 45 సంవత్సరాల నుండి 211 201 204 లో వున్నా 380 ఎకరాలు ప్రభుత్వ భూమని కౌలు తీసుకోవడం లేదు.ఇట్టి భూమిలో భావులు బోర్లు వేసి నారు కరెంటు మంజూరు అయింది బాగా అభివృద్ధి చేయడం జరిగింది ఈభూమినీ నమ్ముకొని జీవిస్తున్నారు ఈ భూమిపైన కొంత మంది పెద్దల కన్ను పడింది రైతులను ఈ భూములనుండి వెళ్లగొట్టడం కోసం ప్రయత్నం జరుగుతుంది కాబట్టి వీరికి ఈ భూములు తప్ప మరో భూములు లేవు ఈభూములను నమ్ముకుని జీవిస్తున్నారు కాబట్టి సాగు చేస్తున్నా మూడు గ్రామాల రైతులకు అసైన్మెంట్ సర్టిఫికేట్ ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య జిల్లా నాయకులు ఆలం పల్లి నర్సింహా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సత్యం రైతు సంఘం మండలం కార్యదర్శి ఎంపీ నర్సింహా రైతులు జె రాములు రవి సంజీవ గోపాలు జ్యోతి రమ్ములమ్మ చెన్నమ్మ జ్యోస్నా యాదమ్మ చంద్రమ్మ పొన్నమ్మ పాండు అంజయ్య శ్రీకాంత్ ఎం లక్ష్మయ్య కృష్ణ చెన్నయ్య స్వప్న పోషమ్మ తదితరులు పాల్గొన్నారు

## రాపల్లి గ్రామ రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సు

### వ్యవసాయ విస్తరణ అధికారి గుగులోతు గోపి



బోనకల్, జులై 26 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావల్లి గ్రామంలో వరి విత్తనాలును నేరుగా దమ్ము లో వెదజల్లే పద్ధతి పై చిన్నబీరవల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి గుగులోత్ గోపి క్షేత్ర స్థాయి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి మాట్లాడుతూ రైతులకు ఈ పద్ధతి యొక్క ఉపయోగాలను వివరించడం జరిగింది. వెదజల్లే పద్ధతి లో సాగు చేయడం వలన కూలీ ఖర్చు, నారు ఖర్చు సమయాన్ని అధిగమించవచ్చునని ఈ పద్ధతిలో కేవలం 8 నుండి 10 కేజీల విత్తనం సరిపోతుంది.ఈ విధానంలో విత్తన ఖర్చు తగ్గించవచ్చు. ఈ విధానంలో సాగు చేయడం ద్వారా రైతులకు నారుమడి కి అయ్యే ఖర్చు తగ్గుతుంది.నీటి వినియోగాన్ని 30-35% శాతాన్ని తగ్గించవచ్చునని, 10 నుంచి 15 రోజుల ముందుగా కోతకు వస్తుందని, సుమారు ఎకరానికి 6000 నుండి 8000 వరుకు ఖర్చు ఆదా అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే



మంచిర్యాల టౌన్, జూలై 26, ప్రజాపాలన: ప్రజల కష్టాలు, సమస్యలు, అభివృద్ధిని గాలికి వదిలిన ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు ,టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేవలం మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని, కాంగ్రెస్ పార్టీ నేతలు ధ్వజమెత్తారు. మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంపత్ రెడ్డి మంచిర్యాల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ మాట్లాడుతు ప్రజలు ఓవైపు వరదల సమస్యలతో అల్లాడిపోతుండగా వారిని ఆదుకోవాల్సిన టీఆర్ఎస్ నేతలు, కాంగ్రెస్ పార్టీపై విమర్శలు, అసత్య ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. వరదల సమయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర రావు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఎంతో సేవ చేయగా టిఆర్ఎస్ శ్రేణులు మాత్రం ఫోటోలకు దిగడానికే పరిమితమయ్యారని వారు విమర్శించారు. కరోనా సమయంలో కానీ ,వరదలు వచ్చిన సమయంలో గానీ కాంగ్రెస్ పార్టీ ముందుండి ప్రజలకు అండగా నిలిచి సేవలందించిన విషయాన్ని టిఆర్ఎస్ నేతలు విస్మరించరాదని వారన్నారు. మాత శిశు కేంద్రం మునిగిపోతే ఏమవుతుందని టిఆర్ఎస్ నేతలు మాట్లాడడం శో చనీయమని వారు అన్నారు. మాతా శిశు కేంద్రంలోని రోగులను వారి కుటుంబ సభ్యులను వరదలు వచ్చే ఒక రోజు ముందు సురక్షిత ప్రాంతాల్లో తరలించడం ఎంత సమస్యగా మారిందో సేవ చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలకే తెలుసని వారు అన్నారు. ప్రజాసేవలో దూసుకుపోతున్న ప్రేమ్ సాగర్ రావు ను విమర్శించడం నిత్యకృత్యంగా పెట్టుకుంటే ప్రజలు తిరగబడే రోజు వస్తుందని వారు సూచించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 27, జులై 2022


## ధరల పెరుగుదల, జిఎస్‌టి పెంపు.. ప్రజలపై క్రూరమైన దాడి

ఈ ప్రభుత్వమే 2019లో కార్పొరేట్ పన్నులు తగ్గించింది. దాంతో రూ.1.45 లక్షల కోట్ల ఆదాయం నష్టపోయింది. కార్పొరేట్లకు వరుసగా రుణాల రద్దులను ప్రకటించింది. సంపన్నులు బ్యాంకులకు బకాయిపడి కట్టనటువంటి రుణాల మొత్తం రూ. 2.4 లక్షల కోట్లుగా వుంది. ఇటువంటి రాయితీలు, బెయిలవుట్ల వల్ల నష్టపోయిన ఆదాయాన్ని భర్తీ చేసుకోవడానికి, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు, ఆహార పదార్ధాలపై, ప్రజలు ఎక్కువగా వినియోగించే వస్తువులపై జిఎస్‌టి రేట్లు పెంచడం వంటి పరోక్ష పన్నులతో క్రూరమైన దాడి జరుపుతోంది. వాణిజ్య, కరంట్ అకౌంట్ లోట్లు పెరిగిపోతున్న నేపథ్యంలో మొదటిసారిగా డాలరుతో రూపాయి మారకం 80 దాటింది. రూపాయి విలువ నిరంతరం క్షీణిస్తూ వుండడం ద్రవ్యోల్బణ ఒత్తిళ్ళు పెరగడానికి దారితీస్తోంది. దీనికి తోడు ఇప్పటికే వున్న ద్రవ్యోల్బణం, అధిక నిరుద్యోగం ఇవన్నీ చూస్తుంటే, మోడీ ప్రభుత్వం బడా వ్యాపారవేత్తలకు అనుకూలంగా వుండే విధానాలను అనుసరించడం వల్ల ఆర్థిక వ్యవస్థ ఎలా పక్కదారులు పడుతోందో తెలియచేస్తోంది. టోకు, రిటైల్ ద్రవ్యోల్బణ రేట్లు వరుసగా 15 శాతం, 7 శాతంగా కొనసాగుతునే వున్నాయి. ఫలితంగా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ముఖ్యంగా ఆహార పదార్ధాల ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. వీటికి అదనంగా, పెరుగుతూ పోతున్న ఇంధన ధరల భారం ప్రజలపై పడుతూనే వుంది. వంట గ్యాస్ సిలిండర్ల ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి.గత మూడేళ్ళుగా రూపాయి విలువ క్షీణిస్తూనే వస్తోంది. ఇందుకు అనేక కారణాలు వున్నాయి. బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్ల(చెల్లింపుల సమతూకం)కి సంబంధించి వాణిజ్య, కరంట్ అకౌంట్ లోటు పెరిగిపోవడం వీటిలో ముఖ్యమైన కారణంగా వుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచినప్పటి నుండి విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు నిష్క్రమించడం ప్రస్తుతం రూపాయి విలువ తగ్గడానికి ప్రధాన కారణంగా వుంది. ఉదాహరణకు, ఈ ఏడాది ఇప్పటి వరకు ఈక్విటీలను విక్రయించడం ద్వారా 3 వేల కోట్ల డాలర్లను విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తీసేసుకున్నారు.పెద్ద మొత్తంలో విదేశీ మారక నిల్వలు వున్నందున బహిరంగ మార్కెట్‌లో జోక్యం చేసుకోవడం ద్వారా భారత రిజర్వ్ బ్యాంక్ రూపాయి క్షీణతను అడ్డుకోవచ్చు. కానీ అలా చేయకుండా, ఏవో కొన్ని సందర్భాల్లో మినహాయించి చాలాసార్లు...భారత ఎగుమతుల పోటీని పెంచేందుకు, వాణిజ్య లోటును తగ్గించేందుకుగానూ...రూపాయిల్లో దిగుమతులు మరింత వ్యయ భరితమయ్యేలా చేసేందుకు రూపాయి విలువ క్షీణించడానికి ఆర్‌బిఐ అనుమతించిందని అర్ధమవుతోంది. కానీ, రూపాయి విలువ క్షీణించడమనేది ప్రధానంగా పెట్టుబడులు తరలిపోవడం, అలాగే విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు వెళ్ళిపోవడం వల్ల జరిగింది. అందువల్ల రూపాయి విలువ తగ్గడం వాణిజ్య లోటు తగ్గడానికి దారి తీయదు. రూపాయి విలువ క్షీణత ప్రభావం దేశవ్యాప్తంగా పడనుంది. ఎందుకంటే, దీనివల్ల దిగుమతుల వ్యయం పెరిగిపోనుంది. దిగుమతి చేసుకునే ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులపై అధిక మొత్తంలో సబ్సిడీల కారణంగా సబ్సిడీల భారం పెరిగిపోనుంది. అందువల్ల సబ్సిడీలను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. సాధారణ ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదలకు ఇది కూడా తోడైంది. అధిక ధరల కారణంగా సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో వివిధ వస్తువులపై జిఎస్‌టి రేట్ల పెంపు భారాన్ని ప్రభుత్వం మోపింది. మొదటిసారిగా, ముందుగానే ప్యాక్ చేసి పెట్టే తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, పెరుగు, పన్నీర్, మాంసం, చేపలు వంటి కొన్ని ఆహార ఉత్పత్తులపై 5 శాతం పన్ను విధించింది. శవ దహన చార్జీలు, ఆస్పత్రి పడకలు, చెక్కుల ద్వారా చెల్లింపులతో సహా ఇతర సర్వీసులపై కూడా జిఎస్‌టి రేట్లు పెరిగాయి.పన్నులు వేసి ఆహార పదార్థాల ధరలు పెంచడం ద్వారా ప్రజలపై ఇలాంటి భారాలు మోపడం గురించి నిర్లక్ష్యపూరితమైన ప్రభుత్వమే పరిశీలిస్తుంది. జిఎస్‌టి కౌన్సిల్ ఆమోదించిన కొత్త జిఎస్‌టి ప్రతిపాదనలు ఏకాభిప్రాయంతో తీసుకున్నవని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఏ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రతినిధీ ఈ ప్రతిపాదనలను వ్యతిరేకించలేదన్నారు. ఇది పూర్తిగా అవాస్తవం.జిఎస్‌టి రేట్ల సవరణ అమలుపై వేసిన మంత్రుల బృందం (జిఓఎం)లో కేరళ ఆర్థిక మంత్రి కె.ఎన్.బాలగోపాల్ సభ్యుడిగా వున్నారు. ఈ ప్రతిపాదనలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, గతేడాది నవంబరు 29నే ఆయన ఒక లేఖ రాశారు. సామాన్యుడిపై భారం మోపకుండా జిఎస్‌టి వ్యవస్థ ద్వారా ఆదాయాలను పెంచుకోవడమెలా అనే అంశంపై మరింత సవివరమైన అధ్యయనం జరపాలని కోరారు. కేరళ ప్రభుత్వ వైఖరిని పునరుద్ఘాటిస్తూ, జూన్ 17న జరిగిన చివరి మంత్రుల బృందం సమావేశానికి ఈ లేఖను మళ్ళీ పంపారు.చండీగఢ్‌లో జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో మొత్తంగా అన్ని ఆహార పదార్ధాలపై జిఎస్‌టి రేట్లు పెంచాలన్న నిర్ణయం చూస్తే, కౌన్సిల్‌లో నిర్ణాయక క్రమం ఎంత అపారదర్శకంగా వుందో స్పష్టమవుతోంది. కుటుంబశ్రీ వంటి సంస్థలు లేదా చిన్న దుకాణాల్లో ఒకటి లేదా రెండు కిలోలు ప్యాకెట్లలో విక్రయించే ఆహార పదార్ధాలపై ఎలాంటి పన్ను విధించరాదని కేరళ ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. ఆహార పదార్ధాలపై పన్ను విధించరాదని, గృహ వినియోగదారీ వస్తువులపై తక్కువ జిఎస్‌టి విధించాలనేటువంటి సరైన వైఖరిని... గత ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ హయాంలో కేరళ ఆర్థిక మంత్రిగా థామస్ ఐజాక్ వున్నప్పటి నుండి కేరళ ప్రభుత్వం తీసుకుంటూ వస్తోంది. వీటిపై పన్ను విధించడానికి బదులుగా ముందుగా విధించిన 28 శాతం స్లాబ్‌ను పునరుద్ధరించడం ద్వారా విలాసవంతమైన వస్తువులపై పన్ను రేటును పెంచాలని సూచించింది.అయితే, సంపన్నులపై, విలాసవంతమైన వినియోగంపై పన్నులు వేయాలని మోడీ ప్రభుత్వం భావించడం లేదు. ఈ ప్రభుత్వమే 2019లో కార్పొరేట్ పన్నులు తగ్గించింది. దాంతో రూ.1.45 లక్షల కోట్ల ఆదాయం నష్టపోయింది. కార్పొరేట్లకు వరుసగా రుణాల రద్దులను ప్రకటించింది. సంపన్నులు బ్యాంకులకు బకాయిపడి కట్టనటువంటి రుణాల మొత్తం రూ. 2.4 లక్షల కోట్లుగా వుంది. ఇటువంటి రాయితీలు, బెయిలవుట్‌ల వల్ల నష్టపోయిన ఆదాయాన్ని భర్తీ చేసుకోవడానికి, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు, ఆహార పదార్ధాలపై, ప్రజలు ఎక్కువగా వినియోగించే వస్తువులపై జిఎస్‌టి రేట్లు పెంచడం వంటి పరోక్ష పన్నులతో క్రూరమైన దాడి జరుపుతోంది. ఇటువంటి తిరోగమన విధానం అంతం కావాలి. ఇకనైనా, పెంచిన జిఎస్‌టి రేట్లను, సర్‌చార్జీలను, వెంటనే ఉపసంహరించాలి. పెట్రోల్, డీజిల్‌లపై సెస్సులను రద్దు చేయాలి. బదులుగా సూపర్ సంపన్నులపై, కార్పొరేట్లపై మరిన్ని పన్నులు విధించాలి.

# మానవుడే అన్నింటికీ ప్రమాణం !

డెబ్బయి రెండేళ్ల ఓ నిండు అబద్ధం మన దేశాన్ని పాలిస్తోంది. దానికి కావాల్సినంత అనుభవం ఉంది. కానీ, ఏం లాభం? దేశంలో ఎవరైనా ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్నారా? మనిషిని శత్రువుగా చూసే వాతావరణాన్ని దేశంలో తప్పనిసరిగా మార్చుకోవాల్సి ఉంది. మనిషిని పక్కన పెట్టి లేని దేవుణ్ణీ, మతాన్నీ, ద్వేష వాదాన్ని నెత్తికెత్తుకున్నందువల్ల ఏం జరుగుతూ ఉందో అందరం చూస్తూనే ఉన్నాం. హత్యలు, నిరసనల ఫలితంగా కళ్ళ ముందే ప్రజాస్వామ్యం కుప్పకూలుతూ ఉంది. కరోనా లాక్‌డౌన్ సమయంలో లక్షల మంది రోజువారీ కూలీల్ని వేలవేల మైళ్ళ కాలినడకన నడిపించిన ఈ ఘనమైన ప్రభుత్వం... మనిషి కేంద్రంగా పని చేస్తున్న ప్రభుత్వం ఎలా అవుతుందీ? పరిస్థితులు మారాలి! మార్చుకోవాల్సింది బాధ్యతా వివేకం గల ఈ దేశ పౌరులే !!

కమ్యూనిస్టులు, కాంగ్రెస్ వారూ, ముస్లింలు ఇంకా ఇతర భారతీయులంతా బ్రిటిష్ వారితో పోరాడి స్వాతంత్ర్యం సాధిస్తే, స్వతంత్ర పోరాటంలో సంబంధం లేనివారు ఈ రోజు జాతీయత పేరుతో మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారు.

–

తీస్తా సెతల్వాద్, పౌర హక్కుల కార్యకర్త.

ఒక లాయరు నలభై ఆరు మంది దోషుల్ని ఉరిశిక్ష నుండి విడుదల చేయించాలని కోర్టులో సీరియస్‌గా వాదిస్తున్నారు. లాయర్‌గారి అసిస్టెంట్ చిన్న చీటీ తీసుకొచ్చి ఇచ్చాడు. అది చూసుకుని...లాయర్ గారు దాన్ని జేబులో పెట్టుకుని, తన వాదన కొనసాగించారు. ఇంతలో లంచ్‌టైం అయ్యింది. వాదిస్తుండగా మధ్యలో వచ్చిన చీటీ ఏమిటని న్యాయమూర్తి లాయర్‌ను అడిగాడు. "నా భార్య చనిపోయింది జడ్జి గారూ..." అని చెప్పాడు లాయరు దీనంగా. జడ్జి గారు ఆశ్చర్యపోయి "ఇంకా ఇక్కడేం చేస్తున్నారూ? ముందు వెళ్ళండి. ఇంటికి వెళ్ళండి!" అని అరిచినంత పనిచేశాడు జడ్జి.

"అయ్యా! నేను వెళ్ళి నా భార్య ప్రాణాలు తీసుకురాలేను. ఇక్కడ ఉండి వాదించి, నలభై ఆరు మందిని ఉరిశిక్ష నుండి రక్షించగలనేమో కదా?" అని అన్నాడు లాయర్ ఆశగా.

అది విన్న బ్రిటిష్ జడ్జి నలభై ఆరు మందిని వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. ఆ నలభై ఆరు మంది స్వాతంత్ర్య సమరయోధులు!

ఆ లాయరు మరెవరో కాదు, డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్!

ఈ స్థాయి దేశభక్తి ఉంటుందని నేటి ఈ కాలపు ఈ దేశభక్తులకు కనీసం అర్థమవుతుందా? ఏమో? అనుమానమే. అంబేద్కర్ సాక్షిగా ఆలోచనాపరులు మొదలు పెట్టిన శాంతి ఉద్యమ కాగడాను ప్రజలు అంది పుచ్చుకోవాల్సి ఉంది.

"బలవంతంగా ప్రపంచ దేశాల




అధినేతల్ని కౌగలించుకోవడం వల్ల, ఫారెన్ పాలసీ నిర్ణయాలు సఫలం కావని ఈపాటికి మన ప్రస్తుత ప్రధానికి అర్థమై ఉండాలి! ఆహ్వానం లేకుండానే బిర్యానీ విందులకు దూసుకు వెళ్ళడం వల్ల దేశాల మధ్య సుహృద్భావం పెరగదు. కనీసం దేశానికి ఇప్పటి వరకు ఉన్న గౌరవమైనా ఉండదు" అని తీవ్రంగా విమర్శించారు భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్. ఇటు దేశ అంతర్గత సమస్యల మీద, అటు విదేశాంగ విధానాల మీద కనీస పరిజ్ఞానం లేని మోడీ తక్కువ స్థాయి ప్రచారానికి, ప్రాచుర్యానికి మాత్రం తెగ ప్రయత్నిస్తుంటారు. కెమెరాకు తనకూ మధ్య ఏ ఇతర నాయకుడొచ్చినా మొహమాటం లేకుండా, మర్యాద లేకుండా వారిని పక్కకులాగి, కెమెరాకు పోజులిస్తుంటారు. ఈ మీడియా పిచ్చోణ్ణి చూసి ప్రపంచ దేశాల నేతలంతా నవ్విపోతు న్నారేమో కూడా! కానీ, భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒకసారి ఆర్థిక వ్యవస్థ గూర్చి మాట్లాడుతూ ఎంతో ఆవేదనకు గురి అయ్యి ఆ మాట మాట్లాడి ఉంటారు కదా ? అత్యధిక జనాభా ఉన్నందువల్ల, భారతదేశాన్ని 'హిందూ రాష్ట్ర'గా మార్చడానికి వీల్లేదని సినీనటుడు ప్రకాశ్‌రాజ్ అన్నారు. అత్యధిక జనాభానే ముఖ్యమయితే... నెమలికి బదులు కాకిని మన జాతీయ పక్షిగా ప్రకటించాలి. అన్యాయాన్ని నిరంతరం మనమంతా ప్రశ్నిస్తూనే ఉండాలని ఆయన అన్నారు. సామాజిక ఉద్యమకారిణి, జర్నలిస్ట్ గౌరీలంకేశ్ హత్య జరిగిన వెంటనే హంతకులు సంబరాలు చేసుకుంటే ప్రధాని మోడీ ఏం చేస్తున్నట్టూ? పనికిరాని భాషణ్‌లు ఇచ్చే మోడీ, ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారూ? అని ప్రశ్నించారు ప్రకాశ్‌రాజ్. భారత్ హిందూ దేశంగా మారాలంటే ప్రతి హిందూ దంపతులు నలుగురేసి పిల్లల్ని కనాలనీ, అందులో ఇద్దరిని ఆరెస్సెస్‌కు దత్తత ఇవ్వాలనీ, వారిని విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలుగా తయారుచేసి దేశానికి అంకితమివ్వాలనీ... అన్నారు సాధ్వీ రితంబర. ఈమె విహెచ్‌పి మహిళా విభాగం 'దుర్గా వాహిని' వ్యవస్థాపకురాలు. అయోధ్య రామమందిరంతో సంబంధాలు న్నా విడ. ఈమే కాదు, బెయిల్‌పై ఉన్న నర్సింగానంద్ కూడా అదే మాట మళ్ళీ మళ్ళీ చెపుతున్నాడు. యతి నర్సింగానంద్ మధురలో ఇవే వ్యాఖ్యలు చేశారు. 2021లో హరిద్వార్‌లో మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన కేసులో శిక్ష అనుభవిస్తూ... బెయిల్‌పై బయటికి వచ్చి, మళ్ళీ అవే వ్యాఖ్యలు చేస్తూ ఉండటం చూస్తే... పిచ్చి ఎంత ముదిరిపోయిందో తెలుస్తోంది! అఖిల భారత సంత్ పరిషత్ హిమాచల్ ప్రదేశ్ ఇన్‌ఛార్జి యతి సత్యదేవానంద్ కూడా అదే మాట చెప్పాడు. ఊనా జిల్లా ముబారక్‌పూర్‌లో ధర్మసంసద్‌లో ఆయన మాట్లాడుతూ... 'హిందూ దంపతులు ఎక్కువమంది పిల్లల్ని కనాల'ని పిలుపునిచ్చారు. ఒక పథకం ప్రకారం ఈ దేశంలోని ముస్లింలు ఎక్కువ పిల్లల్ని కంటున్నారని అందువల్ల వారి జనాభా పెరిగిపోతూ ఉందని... ఆ పరిస్థితి ఎదుర్కోవడానికి భారత్‌ను హిందూ దేశంగా మార్చడానికి హిందూ దంపతులు శ్రద్ధ వహించి... ఎక్కువ మంది పిల్లల్ని పుట్టిస్తూ ఉండాలని అన్నాడు. రోజూ దేశ వ్యాప్తంగా మనువాదులు ఎన్నెన్ని అహేతుకమైన విషయాలు ప్రచారం చేస్తున్నారో కదా? అందుకే, ప్రతివారూ వారి మెదడును ఉపయోగిస్తూ ఉండాలి ! హిందువులు ఎక్కువ మంది పిల్లల్ని కనాలని బోధించే మత గురువులు తల్లి స్థానాన్ని గౌరవప్రదంగా ఎందుకు చూడరు? శతాబ్దాల క్రితం జరిగిన తప్పును ఇకనైనా సరిదిద్దాలి కదా? తల్లిని దేవతగా పొగడుతారు కానీ, వెనువెంటనే వివక్షతో తూలనాడతారు. అదేం న్యాయం? భర్త చనిపోయిన తల్లి ఎదురొస్తే అరిష్టం అని విసుక్కుంటారెందుకూ? తల్లి బిడ్డకు జన్మనిస్తే పురుటి మైల.. అని అంటారెందుకూ? రుతుస్రావం అయితే నెలసరి మైల ఎందుకూ? శరీర ధర్మ రీత్యా వచ్చే సమస్యలు, ఆరోగ్య సమస్యలు ఇకనైనా అర్థం చేసుకోరా? హిందూ ధర్మంలోనే కాదు, ఇతర ధర్మాల్లోనూ స్త్రీ పరిస్థితి అలానే ఉంది. బైబిల్, ఖురాన్ తిరగేయండి. అక్కడా అంతే. పురుషుడి కంటే తక్కువ స్థాయి స్త్రీలది? భారతదేశంలో మనుషులు మాత్రమే స్వదేశీయులు. మతాలన్నీ విదేశాల నుండి వచ్చినవే. మనుషుల మధ్య ద్వేషం పెంచి, వారిని విడగొట్టేవి, వడగొట్టేవీ ఈ మతాలు! మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే. వారి డి.ఎన్.ఎ ఒక్కటే! అందరూ ఒకటే అయినప్పుడు మత విభజనలెందుకూ? మనిషినే ప్రమాణంగా తీసుకుని జీవితాన్ని ఆనందమయం చేసుకోలేమా? భారతదేశంలో హిందువుల్లో ఒక వర్గంవారు ఉల్లిపాయ, ఎల్లిపాయ తినరు. అవి తినడం వల్ల పాపం తగులుతుందని భావిస్తారు. అది వారి ఇష్టం. కానీ అదేమిటో విచిత్రం లంచం, దొంగ సొమ్ము, అక్రమంగా దోచు కున్నది తినడం వల్ల పాపం తగులుతుందని అనుకోరు. చిల్లర డబ్బులు కింద పడ్డా ఏరుకుని కళ్ళకు అద్దుకుంటారు. అది 'ధన లక్ష్మి' అని భక్తి ప్రదర్శిస్తారు. అప్పనంగా దోచుకున్నది, లంచంగా తీసుకున్నది కూడా ధనలక్ష్మే కదా? తాము నైతికంగా దిగజారి, లంచం డబ్బును దేవతా స్వరూపంగా భావిస్తే సరిపోతుందా ? కోయిల తన భాష తను మాట్లాడుతుంది. అందుకే స్వేచ్ఛగా విహరిస్తుంది. అదే చిలుక అయితే ఇతరుల పలుకుల్ని వల్లిస్తుంది. అందుకే అది స్వాతంత్ర్యం కోల్పోయి పంజరంలో ఉండాల్సి వస్తుంది. బందీ అయిపోతుంది. ఎవరి భాషను వారు మాట్లాడుతూ ఎవరి ఆలోచనా విధానాన్ని వారు కాపాడు కుంటూ, ఎవరైతే ఆత్మవిశ్వాసంతో ఉంటారో వారే ముందుకు పోతారు. నిజం మాట్లాడేవారు కష్టాల పాలవుతారే మోగానీ, పరాజితులు కారు. బానిసలుగా మిగలరు. ప్రపంచంలోని ఆనందకర దేశాల జాబితాలో ఫిన్లాండ్ మొదటి స్థానంలో ఉంది. ఇది యూరోప్ లోని ఒక దేశం. అక్కడ నాణ్యమైన విద్య, ఆరోగ్యం లభిస్తుంది. లింగ సమానత్వం, స్వచ్ఛమైన స్వభావం, వ్యక్తిగత స్వేచ్ఛ, బాగా పని చేయుగల వాతావరణం ఉంటుంది. అసమానతలకు తావు ఉండదు గనుక, నేరాలు అతి తక్కువ. ఫిన్లాండ్ ప్రధానిగా సన్నామారిన్ ఉన్నారు. ఆమె తన ముప్పయి నాలుగేళ్ల వయసులో ఆ పదవి చేపట్టారు. ప్రపంచంలోనే అతి తక్కువ వయసుగల ప్రధాని అయ్యారు. ఇప్పటికైనా పనికిరాని అనుభవానికి ప్రాధాన్యమిస్తూ, ప్రతిభను తొక్కిపెట్టే పనులు మానుకోవాలి! డెబ్బయి రెండేళ్ల ఓ నిండు అబద్ధం మన దేశాన్ని పాలిస్తోంది. దానికి కావాల్సినంత అనుభవం ఉంది. కానీ, ఏం లాభం? దేశంలో ఎవరైనా ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటు న్నారా? మనిషిని శత్రువుగా చూసే వాతావరణాన్ని దేశంలో తప్పనిసరిగా మార్చుకోవాల్సి ఉంది. మనిషిని పక్కన పెట్టి లేని దేవుణ్ణీ, మతాన్నీ, ద్వేష వాదాన్ని నెత్తికెత్తుకున్నందువల్ల ఏం జరుగుతూ ఉందో అందరం చూస్తూనే ఉన్నాం. హత్యలు, నిరసనల ఫలితంగా కళ్ళ ముందే ప్రజాస్వామ్యం కుప్పకూలుతూ ఉంది. కరోనా లాక్‌డౌన్ సమయంలో లక్షల మంది రోజువారీ కూలీల్ని వేలవేల మైళ్ళ కాలినడకన నడిపించిన ఈ ఘనమైన ప్రభుత్వం... మనిషి కేంద్రంగా పని చేస్తున్న ప్రభుత్వం ఎలా అవుతుందీ? పరిస్థితులు మారాలి! మార్చుకోవాల్సింది బాధ్యతా వివేకం గల ఈ దేశ పౌరులే !!

# కొత్త ఆశలు!

భారత పదిహేనవ రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ప్రమాణం చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్ లో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ఆమెతో ప్రమాణం చేయించారు. తొలి గిరిజన, రెండవ మహిళా రాష్ట్రపతిగా ఆమె ప్రమాణం చేస్తున్న దృశ్యం అమృతోత్సవ భారతానికి మరింత వన్నెతెచ్చే అంశం. ఆదివారం రామ్ నాథ్ కోవింద్ జాతినుద్దేశించిన చేసిన తన వీడ్కోలు ప్రసంగంలో ప్రస్తావించిన స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వం వంటి విలువలు దేశంలో ఏ మేరకు అమలు జరుగుతున్నాయన్నది అటుంచితే, పీడీపీ అధినేత మెహబూబా ముఫ్తీ ఆయనపై గట్టి విమర్శలే చేశారు. రాజ్యాగాన్ని పణంగా పెట్టి కోవింద్ తన పదవీకాలాన్ని పూర్తిగా బీజేపీ ఎజెండా పూర్తికి సహకరించారని ఆమె ఆరోపించారు. కశ్మీర్ స్వయంప్రతిపత్తిని రద్దుచేసే ఆర్టికల్ 370, పౌరసత్వ సవరణ చట్టం వంటి అనేక ఏకపక్ష నిర్ణయాలను ఆయన సమర్థించారనీ, దళితులు, మైనారిటీలపై దాడులను ఆయన అడ్డుకోలేదన్నది ఈ విమర్శ సారాంశం. కోవింద్ పూర్తిగా పాలకులతో రాజీపడిపోయారనీ, అధికారం ఉండి కూడా వారిని ఒక్కమారు కూడా ప్రశ్నించలేదని కొందరి ఆవేదన. ఒక రాష్ట్రపతిగా ఆయన రూల్ బుక్ కు కట్టుబడి వ్యవహరించారనీ, పాలన కుంటుబడకుండా చూశారనీ, దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు అండగాఉన్నారని మెచ్చుకొనే వారు కూడా ఉండవచ్చు. విమర్శకు, తూకానికీ ఎవరూ అతీతులు కారు కానీ, కొత్త రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యాంగాన్ని, చట్టాన్ని సంరక్షిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేసిన అనంతరం చేసిన ప్రసంగంలో కొన్ని హామీలు ఇవ్వడం సంతోషించాల్సిన విషయం. శతాబ్దాలుగా అణగారినవర్గాలు, దళిత ఆదివాసీలూ తనలో వారిని చూసుకుంటున్నారని ఆమె చేసిన వ్యాఖ్య పాలకులను సంతోషపెట్టేందుకు ఉద్దేశించినదిగా కాక, మనసులో నుంచి వచ్చినదేనని భావించాలి. అందువల్ల, ఆమెను తమ ప్రతినిధిగా భావిస్తున్న ఆయా వర్గాల ఆశలనూ, ఆకాంక్షలనూ వమ్ముచేసే చట్టాలనూ, చర్యలనూ ఆమె తన పరిధికి లోబడి వీలైనంత వరకూ నిలుపుదలచేస్తారనీ, కనీసం ప్రశ్నిస్తారని ఆశించడంలో తప్పులేదు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన సంతాల్, పైకా, కోల్, భిల్ వంటి నాలుగు ప్రధాన ఆదివాసీ విప్లవాలను గుర్తుచేసిన ఆమె ఆ పోరాటాల స్ఫూర్తినీ, ఆశయాన్నీ చెరిగిపోకుండా కాపాడవచ్చు. అడవిపైన ఆదివాసులకు ఉన్న హక్కులను లాక్కుంటూ, నిర్వాసితులను చేస్తూ, కోట్లాది ఎకరాల అటవీభూమిని భూస్వాములకు, కార్పొరేట్లకు కట్టబెడుతున్న ఈ కాలంలో అత్యున్నత పీఠం మీద ఉన్న తమ మనిషి మీద ఆదివాసులు కచ్చితంగా ఆశలు పెట్టుకుంటారు. పర్యావరణ పరిరక్షణలో ఆదివాసీల సాంప్రదాయక పాత్ర ఇప్పుడు ఏ విధంగా తెగిపోతున్నదో, దానిని కాపాడటానికి ఏమి చేయాలో ఆమెకు తెలియనిదేమీ కాదు. వివిధ భాషలు, మతాలు, ఆహారపు అలవాట్లతో భిన్నత్వానికి మారుపేరుగా ఉన్న భారతదేశాన్ని శ్రేష్ఠభారత్ చేస్తామన్నందుకూ సంతోషించవచ్చు. కానీ, ఏక్ భారత్ అన్న నినాదంతో ఆ భిన్నత్వాన్ని రూపుమాపేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఆమె గుర్తించాలని కోరుకోవచ్చు. పిన్నవయసులోనే చదువు కోసం తపించి, శ్రమించి, ఉపాధ్యాయురాలిగా కూడా పనిచేసిన ఆమె ఇప్పుడు విద్యకు పాలకులు కొత్తరంగులు పులుముతున్నారని గ్రహిస్తే మంచిది. రాష్ట్రపతి పదవిని రబ్బర్ స్టాంప్ అంటూ నిట్టూర్చడం వల్ల కానీ, ఏకంగా ఈ దేశ సామాజికార్థిక స్వరూపస్వభావాలను మార్చేయాలని ఆశించడం కానీ సరికాదు. కానీ, రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతను నోటిమాటకు పరిమితం చేయడమో, లాంఛనప్రాయమైనదిగానో చూడటం కాక, రాజ్యాంగ పరిరక్షకురాలిగా ఆమె మనస్ఫూర్తిగా వ్యవహరించి, కర్తవ్యానికి కట్టుబడినప్పుడు విస్తృత ప్రజాశ్రేయస్సు సాధ్యపడుతుంది. సంతకానికి ముందు ఓ ప్రశ్న, ఓ సలహా, వివరణ కావాలన్న ఓ మాట ఆమె నుంచి వస్తే, మందబలంతో తాము అనుకున్నది ఏదైనా చేయగలమన్న అతిశయం పాలకుల్లో తగ్గుతుంది, ప్రజలకు ప్రజాస్వామ్యం మీద మరింత విశ్వాసం పెరుగుతుంది. అత్యయికస్థితి ఆదేశాలమీద అర్ధరాత్రి సంతకించిన రాష్ట్రపతినీ, మా నేత చెబితే చీపురు పట్టుకుంటానన్న రాష్ట్రపతినీ కూడా చరిత్ర గుర్తుపెట్టుకుంది. కానీ, అట్టడుగువర్గాలకు, విస్తృత ప్రజాశ్రేణులకు హానిచేసే చర్యలకూ, చేష్టలకూ అడ్డుకట్టవేసే ఒక వాతావరణాన్ని సృష్టించిన ఆదివాసీ మహిళగా ద్రౌపది చరిత్రలో నిలిచిపోవాలని దేశం కోరుకుంటోంది.

# కూలిపోయే ఇండ్లల్లో నివసించరాదు

### పునరావాస కేంద్రాలుగా జిపి అంగన్వాడి పాఠశాలలో వసతులు

### డప్పు చాటింపు చేయించి వీధి వీధి తిరిగి చెబుతున్న గ్రామ సర్పంచ్

### కొటాలగూడ గ్రామ సర్పంచ్ రాములు నాయక్ ముందస్తు జాగ్రత్తలు





వికారాబాద్ బ్యూరో 26 జూలై ప్రజాపాలన : సోమవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కుండపోత వర్షాలతో కూలిపోయే దశలో ఉన్న పాత ఇండ్లను ఖాళీ చేయాలని పలుమార్లు సూచిస్తున్న సర్పంచ్. గ్రామంలో డప్పు చాటింపు చేయించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాడు. వికారాబాద్ మండల పరిధిలోని కొటాలగూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ రాములు నాయక్ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ వార్డ్ మెంబర్స్ తో కలిసి వీధి వీధి తిరుగుతూ భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. కూలిపోయే ప్రమాదకరంగా ఉన్న ఇండ్లను ఖాళీ చేసి ఏర్పాటు చేసిన ఆవాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎల్లకొండ బుచ్చమ్మ వడ్డే చంద్రయ్య వడ్డే దశరథ్ వడ్డే బుచ్చయ్య కొన ఇంటి బీరప్ప మంగలి శంకరమ్మల బండల ఇల్లు కూలిపోయే స్థితిలో ఉన్నాయని హెచ్చరించారు. వెంటనే ఈ ఇండ్లను ఖాళీ చేసి మేము ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ అంగన్వాడీ భవనము పాఠశాలలో నివాసం ఉండాలని హితవు పలికారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత యధావిధిగా మీ ఇండ్లకు వెళ్లిపోవచ్చని కోరారు. ప్రజల ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా తగిన రక్షణ చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు వెంటనే తమ ఇండ్లను ఖాళీ చేసి ఆవాస కేంద్రాలకు రావాలని తెలిపారు. ఆవాస కేంద్రాలలో తాగునీరు ఆహారం అందజేస్తామని భరోసా కల్పించారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షం రానున్నదని వాతావరణ శాఖ హెచ్చరించిందని గుర్తు చేశారు. గ్రామ ప్రజల రక్షణే ప్రథమ కర్తవ్యంగా భావించి అనునిత్యం అప్రమత్తంగా ఉంటున్నామని అన్నారు. వాగులు పొంగిపొర్లుతున్న దృష్ట్యా భద్రతా చర్యలను పకడ్బందీగా చేపడుతున్నామన్నారు. ప్రజలు తమ ప్రయాణాలు కొనసాగించరాదని హితవు పలికారు ఇంటిల్లిపాది రక్షణగా ఉన్న ఇండ్లలోనే ఉండాలని పదేపదే చెబుతున్నారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ కు వినతి పత్రాన్ని అందజేసిన జిల్లా పూసల సంఘం నాయకులు



జగిత్యాల, జూలై 26 (ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా కేంద్రంలో పూసల సంఘానికి స్థలం కేటాయించాలని, పూసల కులస్తులకు జగిత్యాలలో నూతనంగా రోడ్డు పక్కన నిర్మాణం చేపట్టిన షెడ్లలో వ్యాపార పరంగా అవకాశం కల్పించాలని, రాయికల్ పట్టణంలో సంఘ భవనానికి స్థలం ఉందని పూసల సంఘ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతి పత్రాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కి అందజేయగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చేని సురేందర్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు కిషన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకన్న, ఈసీ మెంబర్ సంపత్, అధికార ప్రతినిధి సాగర్, మహిళా సభ్యురాలు గంగవ్వ, పట్టణ కార్మిక విభాగం అధ్యక్షుడు శెట్టి శ్రీనివాస్, నాయకులు చెని తిరుపతి, చేనీ కిషన్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు



రాయికల్, జూలై 26 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక,బాలికల,బాలుర,ఉర్దూ పాఠశాలలోని 460మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు కాటిపెల్లి రాంరెడ్డి కూతురు శ్వేత జన్మదినం, నరంశెట్టి మనోజ్, సింగని వంశీ దాతల సహకారంతో విద్యార్థులకు 460నోట్ బుక్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయికల్ అధ్యక్షుడు ఎద్దండి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి విద్యా సంవత్సరంలో విద్యార్థులకు బోధన సామాగ్రి అందించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంబర్స్ రమేష్, భూమయ్య, క్లబ్ కోశాధికారినరేష్,ఉపాధ్యక్షులుమచ్చశేఖర్, శ్రీనివాస్, నర్సయ్య, శ్రీకాంత్, కట్కం కళ్యాణ్, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు,బందెల శ్రీనివాస్, ప్రభుత్వ పాఠశాలప్రధానోపాధ్యాయులు తాటిపాముల సందీప్, రాజేంద్రప్రసాద్,ఉపాధ్యాయులు లక్కడి రాజారెడ్డి,రవీందర్,శ్రీలత విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు .

## విఆర్ఏ సమస్యలు పరిష్కరించాలి



జన్నారం, జూలై 26, ప్రజాపాలన: రాష్ట్ర విఅర్ఏ కమిటీ నిర్ణయా మేరకు ఈ నెల ఇరువైఐదు తేదీ నుండి మండల కేంద్రంలోని విఅర్ఏ సమస్యలు పరిష్కరించాలని మండల విఅర్ఏ అధ్యక్షుడు జగ్గిషెట్టి రాజశేఖర్ మంగళవారం అన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసిఆర్ బుటకపూ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక విఅర్ఏ లను మోసం చెసినాడు, నోటికి వచ్చిన హమిలు అన్ని చెప్పి వాటిని అమలు చేయడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు, విఅర్ఏ సమస్యలు పట్టించుకోకుండా వదిలేసిందని వారి ప్రదాన డిమాండ్లు అయిన లిపే, స్కేల్, జీవోను వేంటనే విడుదల చేయాలని, అర్హత గల విఅర్ఏ లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, యాబైఐదు సంవత్సరముల పైబడిన విఅర్ఏ స్థానంలో వారసులకు ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యాక్రమంలో విఅర్ఏ మండల ఉపాధ్యక్షుడు దాసండ్ల రాజలింగు, ప్రధాన కార్యదర్శి కాసారపు శీనివాస్, కోశాధికారి బోడ్డు రాజుకుమార్, ప్రచార కార్యదర్శులు గుమ్ముల శ్రీనివాస్, ముగ ప్రసాద్, మగ్గిడి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్య కార్యవర్గ సమావేశానికి కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షుడు రాజ్కుమార్ చాహార్, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ హాజరు



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో బొంగులూరు గేట్ రేపు ఉదయం పది గంటలకు పి ఎస్ జి కన్వెన్షన్ హల్ లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అధ్యక్షత న ప్రారంభం కానున్న బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం. ముఖ్య అతిథులుగా రానున్న కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్కుమార్ చాహార్ ఎంపీ , బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ కేసీఆర్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల పై చర్చించనున్న కార్యవర్గంప్రధానంగా లక్ష రూపాయల ఋణ మాఫీ హామీ అమలుకు ఉద్యమాన్ని ఉధృతం చేసే యోచనతెలంగాణ లో ప్రధాన మంత్రి పసల్ బీమా అమలు చేయకపోవడం వల్ల రైతులకు జరుగుతున్న నష్టం పై ఉద్యమ కార్యాచరణధరణి తో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పై చర్చ కార్యవర్గ సమావేశం ప్రాంగణాన్ని పరిశీలించి న బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తెలంగాణ ఇంచార్జి సురేష్ రెడ్డి పాపయ్య గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అంజయ్య యాదవ్ పడమటి జగన్మోహన్ రెడ్డి , నరసింహ రెడ్డి నిరంజన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జక్క రవీందర్ రెడ్డి మోర నరసింహ రెడ్డి

## విద్యార్థులకు చదువుకు ప్రాధాన్యత నివ్వాలి : బొబ్బ నవత రెడ్డి



శేరిలింగంపల్లి -ప్రజాపాలన/ జూలై 26 :పిల్లలందరికీ విద్యనందించడం మనందరి సామాజిక బాధ్యత అని, సమాజంలోని ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని అందుకు విద్యార్థులు చదువుకు ప్రాధాన్యత నివ్వాలని బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బొబ్బ నవత రెడ్డి సూచించారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లో ఉన్న తారానగర్ డబ్ల్యూఎస్సీ ప్రాథమిక పాఠశాలలో బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత నోట్ బుక్స్, పేన్సిల్స్, పెన్నులు, రబ్బర్లు, షర్పనర్లు, స్కేళ్ళు, మొదలగు వస్తువులను బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బొబ్బ నవత రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదని తన వంతు సహకారం అందజేస్తున్నానని తెలిపారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం వారు చదువుకుని అన్ని రంగాలలో రాణించాలన్న సదుద్దేశంతో గత 13 సంవత్సరాలుగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్లు, షర్పనర్లు, స్కేళు ్ళ, మొదలు వస్తువులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవ సమితి చైర్మన్ కొండల్ రెడ్డి, చందర్ రావు, మాజీ వార్డ్ మెంబెర్ రమణకుమారి, షైపుల్లహ ఖాన్, గౌస్, పోచయ్య, అనంత రెడ్డి, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### కోఆపరేటివ్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజవర్గం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన కో-ఆపరేటివ్ డైరెక్టర్ నక్కపల్లి స్వరూప మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఎంతో మేలు చేస్తున్నాడని ఒకపక్క రైతు బంధు రైతు బీమా అనేక పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నారు. అదే కాకుండా రైతులకుకెసిఆర్ 5.లక్షల రైతుభీమా రైతు అన్నదాతల కుటుంబాలకు ధీమా అందిస్తుంది ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని గ్రామాలకు డైరెక్టర్ తెలిపారు మరియు కొత్తగా భూమి పాస్ బుక్ లు పొందినవారు ఆ పాస్ బుక్ , రైతు మరియు నామినీ ఆధార్ జిరాక్సు పత్రాలతో ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కలదు అని ఆమె తెలిపారు ఇట్టి దరఖాస్తులువెంటనే గ్రామ వ్యవసాయ విస్తరణాధికారి ( ఏఈఓ ) కి దరఖాస్తు చేసుకొనగలరు మక్కపల్లి స్వరూప తెలిపారు.

## పీర్జాదిగూడలో భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం



మేడిపల్లి, జూలై26 (ప్రజాపాలన ప్రతినిధి) : సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. 25వ డివిజన్లోని క్రాంతి కాలనీ,శ్రీ సాయి నగర్ కాలనీలలోకి పైనుండి వచ్చిన భారీ వరద నీరు ఇళ్లలోకి,అపార్ట్మెంట్ సెల్లర్ లోకి చేరుకోవడంతో వెంటనే హుటాహుటిన రాత్రి 2 గంటల సమయాన స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి విద్యుత్ అధికారులతో మాట్లాడి సరఫరా నిలిపివేసి,మున్సిపల్ మన్సూన్ టీం సహాయంతో డీజిల్ మోటార్ పెట్టి వరద నీరును తీసివేయించడం జరిగింది. మున్ముందు ఇలాంటి పరిస్థితుల్లో రానివ్వకుండా శాశ్వత పరిష్కారం చేస్తామని కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి కాలనీ,అపార్ట్మెంట్ వాసులకు హామీ ఇచ్చారు.

## వానాకాలంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి..



తల్లాడ, జులై 26 (ప్రజాపాలన న్యూస్): మన ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యత ను తెలిపిన జేఎస్ఎస్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై రాధాకృష్ణ.జనశిక్షన్ సంస్థాన్ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో మంగళవారం సత్తుపల్లి మండలంలోని సిద్దారం, యస్ యస్ పేట, రాజీవ్ కాలనీ, సత్తుపల్లి గ్రామాలలో స్వచత పక్వాడ కార్యక్రమాలలో భాగంగాజె యస్ యస్ సెంటర్స్ లలో ఆరోగ్యం భద్రత, పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత పై అవగాహన సదస్సును నిర్వహించి లబ్ధిదారులతో వ్యాసరచనలు పోటీలు, కొటేషన్స్ తయారు చేయించారు. ప్రజలందరు విధిగాఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాను పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని జీవనప్రమాణాలకు నష్టం కల్గకుండా ఆరోగ్యాంగా ఉండాలని డైరెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జె యస్ యస్ లబ్ధిదారులు, స్టాఫ్,రిశోర్స్ పర్సన్స్ జాస్మిన్, యస్ కె. రజియా మరియు గ్రామ ప్రెసిడెంట్, సెక్రటరీ పెద్దలు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు అమలు చేయాలి



మంచిర్యాల టౌన్, జూలై 26, ప్రజాపాలన : కనీస వేతనాలు అమలు చేయాలని సోమవారం రోజున సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్ పరిశ్రమల కార్మికుల సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, కనీస వేతనాల పెంపుపై 5 రంగాలకు, ఇచ్చిన ఫైనల్ నోటిఫికేషన్స్ కు గెజిట్ ఇవ్వాలని, 73 షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించాలని, కనీస వేతనంగా 26,000/- నిర్ణయించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హమాలీ, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, బీడి కార్మికులందరికీ జీవన భృతి ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి , సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజినల్ అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ , శ్రీరాంపూర్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి మహేందర్,సమ్మన్న, తిరుపతి, సంపత్, రవీందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మరగించి, కాచి చల్లర్చి, వడబోసిన నీటిని త్రాగడం శ్రేయాస్కారం:...మండల వైద్యాదికారి ప్రసాద్ రావు



జన్నారం, జూలై 26, ప్రజాపాలన:మరగించి, కాచి చల్లార్చి, వడబోసిన నీటిని త్రాగడం శ్రేయాస్కారమని మండల వైద్యాదికారి ప్రసాద్ రావు అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లక్ష్మీపూర్ తండాలో సీజనల్ వ్యాదుల నివారణ కోసం అరోగ్య వైద్య శిబిరం ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక రోగులను పరీక్షించి మందులు గోలీలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాల అవరణలో నీటి నిల్వాలు నుండకూడదని తెలిపారు. మురికి గుంట్టలు తీసివేయాలని , నీటి గుంట్టల వలన దోమలు ఈగలు తయారు అవుతాయన్నారు. వీటి వల్ల డెంగ్యూ, మాలేరియా, చికెన్ గున్యా వ్యాదుల వస్తాయని పేర్కొన్నారు. వీశా జ్వారాలు లక్షణాలు నున్నప్పుడు వేంటనే వైద్యులను సంప్రదించి తగిన వైద్య చేయించుకోవాలని కోరారు. గిరిజన గ్రామాలలో మూఢనమ్మకాలు నమ్మకుండా సొంత వైద్యాన్ని చేసుకోకుండా వైద్యుల సహకారంతో వ్యాదులను నివారణ చేసుకోవాని తెలిపారు., అదేవిధంగా జన్నారం మండలంలోని దేవునిగూడ గ్రామపంచాయతి కోత్తూరుపల్లి కాలానిలో పారిశుధ్య కార్యాక్రమం చేహించడమైందని ఎంపివో రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఖాలానిలో గేట్ వాల్ శుభ్రం చేయడం జరిగిందని, నీటి నిల్వాలు ప్రదేశాలు గుర్తించి అందులో పినాయిల్ వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపూర్ తండా సర్పంచ్ నర్సింగరావు, ఉపాసర్పంచ్ శంకర్, వైద్య సిబ్బంది, రామ్ బాబు, సౌభాగ్య, పద్మ, బీంబాయ్, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏ ల సమ్మె కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన టియస్ యుటియఫ్



బోనకల్, జులై 26 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రము లో గత రెండు రోజులుగా విఆర్ఎల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె కు టియస్ యుటియఫ్ బోనకల్ మండల కమిటీ తరుపున సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ సంధర్భంగా యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ విఆర్ఎలకు పిఆర్పీ పే స్కేలు అమలు చేయాలని,పదోన్నతులు ఇవ్వాలని , వారికి న్యాయమైన సమ్యసలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టియస్ యుటియఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, యస్ సధాబాబు, జల్లా.కోటయ్య, పి.రవికుమార్, టిపిటియఫ్ నాయకులు డి.రవికిరణ్ తదితరులు సంఘీభావం ప్రకటించారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జగదీష్ డిమాండ్



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నంలో మంగళవారం సమ్మె చేస్తున్న వీఆర్ఏలకు మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని అసెంబ్లీలో ప్రకటించి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లే స్కేల్ జీవో వెంటనే విడుదల చేసి అమలు చేయాలి. అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని తెలిపారు. 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల కుటుంబంలో ఉద్యోగం కల్పించాలన్నారు. అనేక సంవత్సరాలుగా గ్రామాల్లో వెట్టి చాకిరి చేయించుకుంటూ విధులు నిర్వహిస్తూ కనీసం పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత ఎలాంటి సౌకర్యం లేదు. ధరలు విపరీతంగా పెరిగిన వేతనాలు పెంచడంలో కేసీఆర్ ప్రభుత్వం మొండివైఖరి వివరిస్తుంది. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి. కరోనా సమయంలో వీధి నిర్వహణలో మరణించిన వారికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని తెలిపారు. వీఆర్ఏల సమస్యలు పరిష్కార పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇవ్వడం జరిగింది. కనుక తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, కిషన్, జిల్లా నాయకులు ఎల్లయ్య , మండల కన్వీనర్ బుగ్గరాములు, వీఆర్ఏలు పరమేశ్వర్, ఇబ్రహీం, రాజేష్, మల్లికార్జున్, యాదగిరి, విష్ణువర్ధన్, శంకర్, రాజేందర్, శివ, లింగస్వామి, శ్రీను, గాలయ్య, దీప తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కంటిని కాపాడుకుందాం.. నిర్లక్ష్యం వహిస్తే జీవితమంతా చీకటే : డాక్టర్ రామ్స్



శేరిలింగంపల్లి -ప్రజాపాలన/జూలై 26 :మనిషికి ఉన్న అవయవాల్లో అత్యంత సున్నితమైనవి, ప్రధానమైనవి నేత్రాలేనని, వీటి పట్ల నిర్లక్ష్యంగా ఉంటే జీవితం అంతా చీకటిమయమేనని డాక్టర్ రామ్స్ పేర్కొన్నారు. మంగళవారం నల్లగండ్లలో గల ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థులకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు డాక్టర్ రామ్స్ ఐ క్లినిక్ విజయ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉదయం 9:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్స్ మాట్లాడుతూ సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం అని అన్నారు. కనులు ఆరోగ్యంగా ఉంటేనే మనం చూడగలుగుతామని, లేకపోతే అంధకారమే అని అన్నారు. మారిన జీవన శైలి పర్యావరణంలో వస్తున్న మార్పుల వల్ల ఇటీవల కాలంలో కంటికి సంబంధించిన వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్, కంప్యూటర్ ఉపయోగించే వారికి నేత్ర సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, కంటి సమస్యలు కళ్ళు మండటం, తలనొప్పి, కంటి నుండి నీరు కారటం, దురదలు, కండ్ల కలకలు లాంటి ఇతర సమస్యలు కనపడితే అశ్రద్ధ చేయకుండా వెంటనే నేత్ర వైద్యులను సంప్రదించి వారి సూచనలు సలహాలను పాటించి నేత్రాలను కాపాడుకోవాలని తెలిపారు. తాజా ఆకుకూరలు, గుడ్లు, బీన్స్, క్యారెట్, ఉసిరి, మొక్కజొన్న , చేపలు, బ్లూ బెర్రీస్ లాంటి ఏ విటమిన్ ఎక్కువగా ఉన్న ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేంద్ర రెడ్డి, విజయా హాస్పిటల్ ఎండీ అల్లం పాండు రంగారావు హాస్పిటల్ ప్రతినిధి అల్లం అనిరుధ్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గంగాధర్, నల్లగొర్ల శ్రీనివాస్ యాదవ్, నల్లబోయిన నవీన్ యాదవ్, పాలం శ్రీను ఉపాధ్యాయులు, పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద స్థలాలను గుర్తించి బందోబస్తు ఏర్పాటు చేయాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 26 జూలై ప్రజా పాలన : జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అందరు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిఖిల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ, గత రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల నదులు వాగులు పొంగి పొర్లుతున్నాయని, ఏలాంటి ప్రమాదాలు జరగకుండా ఎంపీడీఓ లు గ్రామాలలో దండోరా వేయించి అత్యవసర పనులకు తప్ప, ప్రజలు అనవసరంగా నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా నిరోధించాలని కలెక్టర్ సూచించారు. ఇరిగేషన్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, వి ఆర్ ఏ లను వెంటనే ప్రమాద స్థలాల వద్ద నియమించి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని గుర్తించిన 52 ప్రమాద స్థలాలను బ్లాక్ చేయించాలని సూచించారు. డ్యూటీలు కేటాయించిన పోలీస్, రెవిన్యూ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పోలీస్ సిబ్బంది అందరు అలర్ట్ గా 24 గంటలు పూర్తి శ్రద్ధతో పని చేసి ప్రమాదాలను అరికట్టాలని అన్నారు. శిథిలావస్థలో ఉన్న పాత గృహాలలో నివసించే ప్రజలను వెంటనే ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. తెగిపోయిన రోడ్లు, ప్రమాదకరగా ప్రవహిస్తున్న వరద నీటి వద్ద ఎట్టి పరిస్థితిలో వాహనదారులు ప్రజలను అనుమతించ కూడదని, అత్యవసర పరిస్థితిలో ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలన్నారు. వికారాబాద్ పట్టణములోని రామయ్యగూడ లోని నివాసాలలో వచ్చిన నీటిని వెంటనే తొలగించాలని, మురికి కాలువలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలన్నారు. మున్సిపల్ కమీషనర్ కౌన్సిలర్లు విస్తృతంగా వార్డులలో సహాయక చర్యలు చేపట్టాలన్నారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏలాంటి ప్రమాదాలు జరుగకుండాసురక్షితంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలతో మండలాల వారిగా పరిస్థితులపై సమీక్షించారు. జిల్లా యస్ పి కోటిరెడ్డి మాట్లాడుతూ, ప్రమాదకరంగా గుర్తించిన 52 స్థలాల వద్ద పోలీస్ సిబ్బందిని నియమించి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. వికారాబాద్ తాండూర్ ప్రధాన దారిలో భారీ వాహనాల రాకపోకలను నియంత్రించడం జరిగిందని తెలియజేసారు. నవాబ్ పేట, మోమిన్ పేట వద్ద కూడా బ్యారికేడింగ్ చేసి ప్రజలు రాకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఇ ఇ లు, ఆర్ డి ఓ లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - చేవెళ్ల | - 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - మేడిపల్లి | - 9346970159 |
| వెంకటస్వామి | - మంచిర్యాల | - 9515048103 |
| ఎం. గైబులు | - వికారాబాద్ | - 9704570475 |
| టి.రాంబాబు | - శేర్లింగంపల్లి | - 6301925113 |
| సత్య కిషోర్ | - అమీర్‌పేట | - 6309723472 |
| బోడ మనోహర్ నంద | - కరీంనగర్ | - 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - ఖమ్మం | - 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - మధిర | - 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - పాలేరు | - 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - మయూర్ సెంటర్ | - 9160400339 |
| మాలేడు నరేందర్ | - ఖమ్మం రూరల్ | - 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - ఖమ్మం టౌన్ | - 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - మధిర రూరల్ | - 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - ఎర్రుపాలెం మండలం | - 8501020885 |
| బుక్య.శ్రీను | - బోనకల్ | - 8688810293 |
| సి.మల్లేష్ | - ఇబ్రహీపట్నం | - 9618028334 |
| దుంపాల రాజేష్ | - మేడ్చల్ | - 9000178307 |
| వై.నర్సింహులు | - తాండూరు | - 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - కొడంగల్ | - 9866027635 |
| టి.సురేష్ చారీ | - ఆసిఫాబాద్ | - 9000983108 |
| డి.భాస్కర్ | - బెల్లంపల్లి | - 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - జన్నారం రూరల్ | - 9493314399 |
| గొట్టె సురేందర్ | - మంచిర్యాల టౌన్ | - 9248528680 |
| గొడ్లబాబూరావు | - తల్లాడ | - 9848236015 |


## ఆగస్టు 7 8 9 తేదీలలో సంగారెడ్డి లో జరిగే కెవిపిఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి :సంగారెడ్డి లో జరిగే కెవిపిఎస్ రాష్ట్ర మూడవ మహాసభల జయప్రదం చేయాలని రాష్ట్ర మహాసభలు కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా గా కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడ సామెల్ ,ప్రకాష్ కరత్ లు మాట్లాడుతూ కెవిపిఎస్ 24 ఏండ్ల ప్రస్థానంలో ఎస్సి ఎస్టీ కమీషన్, ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, దళితులకు 2ఎకరాల స్మశాన వాటికల స్థలం స్రూపొందించుకుంటామన్నారు దళితులకు 101యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వాలనే జీవో నెం 342,కులాంతర వివాహితుల ప్రోత్సాహకం పెంపు జీవో నెం 12 ఇలాంటి అనేక విజయాలు సాధించిందన్నారు.రాబోయే మూడేళ్ళ కాలం లో చేపట్టబోయే భవిష్యత్ రూపొందించుకుంటామన్నా హఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ ,బుచ్చయ్య ,వెంకటేష్ జిల్లా కమిటీ సభ్యులు వీరేష్, దుర్గారావు యాదగిరి సిఐటియు నాయకులు బుగ్గ రాములు యాదగిరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు సవరిస్తూ విడుదల చేసిన జీవోలను గెజిట్ చేయాలి: సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జగదీష్ డిమాండ్




ఇబ్రహీంపట్నం జూలై తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి :మంగళవారం ఇబ్రహీంపట్నం లేబర్ సహాయక కమిషనర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం ఎ.ఎల్.ఓ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కనీస వేతనాలు చట్టం పరిధిలో 73 షెడ్యూల్ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు సవరించాల్సి ఉండగా తెలంగాణ వచ్చి 8 సంవత్సరాలు గడిచిన టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల కనీస వేతనం సవరించలేదని కార్మికుల పోరాటాల ఫలితంగా 2021 జూన్ నెలలో 5 జీవోలను విడుదల చేసిన గెజిట్ చేయలేదు. రంగారెడ్డి జిల్లాలో కాటేదాన్, గగనపహాడ్, శ్రీరామ్ కాలనీ, శాంతంరాయ్, కొత్తూరు, షాద్ నగర్, మంకాల, రావిరాల, ఆదిభట్ల, యాంజాల, జల్ పల్లి వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో వేలాదిమంది కాంట్రాక్టు కార్మికులు రోజువారి కూలీతో సమానంగా పనిచేస్తున్న గుర్తింపు కార్డు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం, కనీస వేతనాలు లాంటివి అమలు చేయకపోగా ఉద్యోగ భద్రత కూడా లేదన్నారు. రంగారెడ్డి జిల్లాలో అత్యధికమంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన పలస కార్మికులు ఉండడంతో కంపెనీ యజమానులు యదేచ్ఛగా వీరి శ్రమను దోపిడీ చేస్తున్నారు వీరికి రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వం, లేబర్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టు కార్మికుల బతుకులు దుర్భరంగా ఉన్నాయన్నారు. కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి కనీస వేతనాలు 26,000/- లు అమలు చేసి ఈఎస్ఐ,పిఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని ట్రాన్స్ పోర్టు, హామాలి, రైస్ మిల్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధుల దుర్వినియోగం అరికట్టి కార్మికులందరికీ బోర్డ్ లో నమోదు చేయాలి. కార్మికులకు నష్టం కలిగించే 4 లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, కిషన్, జిల్లా నాయకులు ఎల్లయ్య, శేఖర్, మండల కన్వీనర్ బుగ్గరాములు, జంగయ్య, బాలరాజ్, పురుషోత్తం, సుజన, అంజయ్య, వెంకటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే డా. సంజయ్ కూమార్






రాయికల్, జూలై 26 (ప్రజాపాలన ప్రతినిధి):గీతా కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలాన్ని ధర్మపురి ఆబ్కారీసర్కిల్ నుంచి జగిత్యాల సర్కిల్ పరిధికి మార్చినందుకురాయికల్ పట్టణంలోని మండలక్లబ్ ఆఫ్ రాయికల్ లో మంగళవారం రాయికల్ పట్టణ ,మండల గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఘనంగానన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గీతా కార్మికులుప్రమాదవశాత్తు మృతిచెందిన,అంగవైకల్యం పొందిన వారికి గత ప్రభుత్వాల కంటే ఎక్స్ గ్రేషియోపెంచి ఇప్పటికే పలువురికి అందజేశామని పేర్కొన్నారు.వయసు దాటిన గీతా కార్మికులకు పింఛను కల్పిస్తున్నామని,తమ ప్రభుత్వం గీత కార్మికులకు అన్ని రకాలుగా సహకరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుద్యా సంధ్యారాణి,రాయికల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పబ్బం కిరణ్ కుమార్ గౌడ్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుకొలశ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి రాజేష్, గౌడ సంఘం సభ్యులు,గీతా కార్మికులు,సర్పంచులు, ఎం.పి.టీ.సీలు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## ఎలుగందులలో దినచర్య



**బిఎస్. రాములు**
సామాజిక వేత్త
బిసి కమీషన్ మాజీ ఛైర్మన్

చిన్నప్పుడు చద్దన్నంలో మామిడికాయ తొక్కు లేదా పెరుగు వేసుకొని తిని బడికి పోయేవాడిని. లేదా వేడి వేడి మక్క గడ్కలో మాడికాయ తొక్కు, చల్ల పోసుకొని తినేవాళ్లం. ఈ టిఫిన్‌లు అనేవి హెూటళ్లు వచ్చిన తర్వాత మాకు తెలిశాయి. అప్పుడప్పుడు హెూటల్లో టిఫిన్ చేసేవాళ్ళం. నేను ధర్మపురిలో హెూటల్ నడిపినప్పుడు హెూటల్లో టిఫిన్ చేసేవాడిని. అయినా ఇంటికాడ టిఫిన్‌లు చేసుకోవడం అంటూ అలవాటు కాలేదు. హాస్టల్ వార్డెన్ ఉద్యోగంలో కొన్ని కొత్త అలవాట్లు చేసుకోవాల్సి వచ్చింది. అలా టిఫిన్‌లు చేయడం మొదలైంది. ఒకరోజు ఉప్మా, ఒకరోజు పచ్చి అటుకుల తాలింపు, ఒకరోజు చపాతి ఇలా టిఫిన్‌లు చేసేది శ్యామల. అప్పటికి ఇడ్లీ చేయడం అలవాటు కాలేదు. బియ్యం పిండి అట్లు పోస్తుండేది.

***స్కూళ్లసందర్శన:***

స్నానం చేసి, ఇస్త్రీ చేసిన డ్రెస్ వేసుకొని స్కూలుకు బయలుదేరాను. ముందు ఖిలా పక్కన ఉన్న ప్రైమరీ స్కూలుకు వెళ్లాను. టీచర్లతో పరిచయాలు పెంచుకోవడంతోపాటు, హాస్టల్ విద్యార్థులు వచ్చారో లేదో చూసుకొని స్టాఫ్ రూమ్‌లో డైలీపేపర్లు చూసి ఇంటికి వచ్చాను.

సైకిల్ తీసుకొని ఇంటినుంచి హైస్కూలుకు బయలుదేరాను. పాణి సైకిల్ ఎక్కుతానని పరిగెత్తుకొని వచ్చాడు.

శ్యామల పాణిని చేతుల్లోకి తీసుకొని ఎత్తుకుంది.

“నాన్న డ్యూటీకి పోతున్నడు. హైస్కూలుకు పోయివస్తడు” అని బుజ్జగించింది శ్యామల.

***హెడ్మాస్టర్ లక్ష్మీరాజం:***

హెడ్మాస్టర్ లక్ష్మీరాజం ఒక ఆదర్శ ప్రధానోపాధ్యాయుడు. పార్థసారధి సారు, లక్ష్మీరాజం సారు ఆదర్శ ప్రధానోపాధ్యాయులుగా ఎలుగందులలో బాగా ప్రసిద్ధులు. పార్థసారధి జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నప్పుడు పరిచయమయ్యాడు. రిటైరైన తర్వాత కూడా లక్ష్మీరాజం, పార్థసారధి పేర్లు ఆనాటి విద్యార్థులు మర్చిపోలేదు. విద్యార్థుల జీవితాల్లో, వ్యక్తిత్వ వికాసంలో బలమైన ప్రభావం వేశారు. అవన్నీ వింటుంటే మాకు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన ఆదర్శ ప్రధానోపాధ్యాయుడు ముద్దు రామకిష్టయ్య గుర్తుకు వస్తుంటాడు. గిజుబాయి ఆదర్శ ఉపాధ్యాయుల గురించి రాసిన పుస్తకాలు చదివినప్పుడు కూడా ఇలా మా ప్రాంతంలోని ఆదర్శ ఉపాధ్యాయులు గుర్తుకు వస్తుంటారు. విద్యార్థులను చదువులోనే కాకుండా, ఆటపాటల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో, ఉపన్యాస పోటీల్లో, వ్యాసరచన పోటీల్లో విరివిగా పాల్గొనాలని ప్రోత్సహిస్తుంటారు. లక్ష్మీరాజం సార్ పిల్లలతో పాటు సాయంత్రం దాకా ఉండడమే కాకుండా, అప్పుడప్పుడు స్కూల్లోనే పడుకుంటాడు.

హైస్కూలుకు వెళ్లేసరికి హెడ్మాస్టర్ లక్ష్మీరాజం సార్ తన గదిలోనే ఉన్నాడు. ఏదో రాస్తున్నట్టున్నాడు. పలకరింపులయ్యాక క్లాస్ రూమ్‌ల వైపు నడిచాను. అలా క్లాస్ రూమ్‌లవైపు వెళ్తేనే హాస్టల్ విద్యార్థులు చక్కగా బడికి వెళ్తారు. లేదంటే ఆటకోయిల తనంతో బడి ఎగబెట్టవచ్చు. పొలాల్లోని బావులకు ఈత కొట్టడానికి పోతుంటారు. మాజీ సర్పంచ్ రామారావుగారి కరెంటు బావి కాడ బట్టలు ఉతుక్కోవడం కోసం బడి ఎగబెట్టి హాస్టల్‌కు వచ్చి బట్టలు తీసుకొని పరిగెడుతుంటారు. అందుకని అట్లా రోజోసారి ప్రైమరీ స్కూలుకు, హైస్కూలుకు వెళ్లివస్తుంటాను. అలా చాలామంది టీచర్లు పరిచయమయ్యారు. అవీ, ఇవీ మాట్లాడుకుంటూ ఉండేవాళ్లం. మధ్యాహ్నం 12 దాటాక ఇంటికి వచ్చి ఒకసారి కనపడి సైకిల్‌మీద హాస్టల్‌కు వెళ్తుంటాను.

***మధ్యాహ్న భోజనం:***

మధ్యాహ్నం పన్నెండున్నరకు విద్యార్థులందరు బిలబిలా అంటూ వచ్చారు. గబగబా పళ్లాలు కడుక్కొని అన్నానికి లైను కట్టారు. అన్నం పెట్టేచోట స్టూలు వేసుకొని కూర్చున్నాను. పిల్లలను చూసి ఎవరు ఎంత తింటారో గమనించి అన్నం పెడుతున్నాడు కుక్ మల్లయ్య. దేవేంద్ర, శంకర్‌లు ఒకరు పప్పు, ఒకరు చారు పోస్తున్నారు. పెద్ద పిల్లలు అన్నం పెట్టింతర్వాత ప్లేటు అలాగే పట్టుకుంటే దానర్థం ఇంకొంచెం పెట్టుమని!. అది గమనించి నవ్వుతూ కుక్ మరికొంత వడ్డిస్తున్నాడు.

మధ్యాహ్నం అన్నం తిని పుస్తకాలు సర్దుకొని తిరిగి బడికి బయలుదేరారు విద్యార్థులు. సిబ్బంది ఖాళీ అయిన వంట గిన్నెలను తోమి ఇక పోదాం అన్నట్టు నాకేసి చూశారు.

అప్పటికి మధ్యాహ్నం రెండయిపోయింది.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

# పార్స్ ఏ.పీ గుంటూరు ఈస్ట్ మున్సిపాలిటీ 53, 55 వార్డ్ ప్రెసిడెంట్స్‌గా నియామకం



జులై 26 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి పార్స్ ఏ.పీ గుంటూరు ఈస్ట్ మున్సిపాలిటీ కు ఎస్‌కె. ఖాదర్ బీ – 53 వార్డ్ ప్రెసిడెంట్ గా, చీరాల రజిని – 55వ వార్డ్ సెక్రటరీ గా, గొట్టిముక్కల లూర్దు మేరీ– 55వ వార్డ్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ ఆంధ్ర ప్రదేశ్ గుంటూరు ఈస్ట్ అసెంబ్లీ అధ్యక్షులు షేక్ కామార్జహా గుంటూరు ఈస్ట్ మున్సిపాలిటీ కు ఎస్‌కె. ఖాదర్ బీ , చీరాల రజిని, గొట్టిముక్కల లూర్దు మేరీ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు గుంటూరు పరిధిలో రాజకీయ అవగాహన ఉన్న ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా వీరి పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. వీరి నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

# సోనియా గాంధీని విచారణ పేరిట ఇబ్బందులకు గురిచేస్తున్నారు

**ఏఐసిసి రీసెర్చ్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కో–అర్డినేటర్ వినోద్ నాయక్**



జన్నారం, జులై 26, ప్రజాపాలన: నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీని విచారణ పేరిట ఇబ్బందలకు గురిచేస్తున్న ఈడీ చర్యలకి నిరసనగా మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ ఎదురుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జ్ లు ధరించి మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్ నాయక్ మాట్లాడుతూ పెరుగుతున్న గ్యాస్ ధరలు, పడిపోతున్న రూపాయి విలువ, దేశంలో నిరుద్యోగ సమస్య పక్కన పట్టించేందుకే గాంధీ కుటుంబంని కేసుల పేరిట వేదిస్తున్నారని విమర్శించారు. మనీ లాండరింగ్ జరగని వ్యవహారంలో ఈడీ ఎలా విచారణ చేస్తదో మోడీ అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. అదికారంలో వున్న కేంద్ర ప్రభుత్వం మోడీ ఈడీ ఎన్ని కుట్రలు చేసిన గాంధీ కుటుంబాన్ని ఏమి చేయలేరని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఒటర్లు ప్రజల నుండి అదారణ పొంది రాబోయే రెండు వేల ఇరువైనాలుగు సంవత్సరములో ఎన్నికలలో పార్టీని అధికారంలోకి తీసుకోస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోర్లకుంట ప్రభుదాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మోహన్ రెడ్డి, ముత్యం రాజన్న, ఎంపీటీసీ దాముక కరుణాకర్, మాజీ సర్పంచ్ నందు నాయక్, అజర్, లక్ష్మణ్, దేవయ్య, లకావత్ తిరుపతి, యువజన కాంగ్రెస్ నాయకులు వంగపల్లి నరేష్, మంద రాజేష్, రోహిదాస్, దుమాల్ల రమేష్, బచ్చల శివ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



మధిరచింతకాని జులై 26 ప్రజాపాలన ప్రతినిధి వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మద్దెల ప్రసాదరావు చింతకాని మండల అధ్యక్షులు వాకా వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మధిర చింతకాని మండలాల్లో కొనసాగుతున్న వీఆర్ఏల దీక్షా శిబిరాలను సందర్శించి, వారికి సంఘీభావం ప్రకటించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం సరైంది కాదన్నారు. ముఖ్యమంత్రి హామీ ప్రకారం వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతి కలిగించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ అవకాశం పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అకాల మరణం పొందిన విఆర్ఓ కుటుంబాల్లో కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. వీఆర్ఏలు చేస్తున్న డిమాండ్లు న్యాయమైనవని,వారి యొక్క న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఆర్ఏల చేస్తున్న పోరాటానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ షర్మిలమ్మ అధికారంలోకి రాగానే వీఆర్ఏల సమస్యలను పరిష్కారం చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో చింతకాని మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షులు బి నాగేశ్వరావు స్వరూప, రమేష్, జానీ, మీరా, రాములమ్మ, కవిత కరీముల్లా బాబు గురవయ్య సీతయ్య అంజయ్య ముత్తయ్య పాల్గొన్నారు.

# వికారాబాద్ తాండూర్ మధ్య నిలిచిన రాకపోకలు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి తాండూర్ నియోజకవర్గంలో భారీ వర్షాలకు కాగ్నానది కోకట్ నది నిండి ప్రవహిస్తున్నాయి .వికారాబాద్ తాండూర్ రాకపోకలు నిలిచిపోయాయి.వాగులు నిండిపోవడంతో రెడ్డి జిల్లా ఎమ్మెల్సీ రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి గంగా పూజ చేశారు. సోమవారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షాలు కురవడంతో ప్రవహిస్తుంది. కాగ్నానదినిండుగా ప్రవహిస్తుంది. నియోజకవర్గంలోని బషీరాబాద్ యాలాల మండలాల నుండి మండలం మీదుగా కాదు నది ప్రవహిస్తుంది. వాగులు నదులు నీళ్లు ప్రవహిస్తున్నాయి. వార్తలు జోరుగా కురుస్తున్న డంతో ప్రజలు కొండ దగ్గర ఉన్నారు. పట్నం మహేందర్ రెడ్డిచేయడంతో ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# జంట జలాశయాలు ఫుల్..

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రధానంగా మూసారాంబాగ్ బ్రిడ్జిని మూసివేయాలని అధికారులు నిర్ణయించారు. అక్కడి పరిస్థితి తెలుసుకొనేందుకు స్వయంగా ట్రాఫిక్ DCP & ట్రాఫిక్ ట్రాఫిక్ ACP బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. రాకపోకలను నిలిపివేయడమే బెటర్ అని నిర్ణయించారు. దీంతో బ్రిడ్జికి ఇరువైపులా భారీ గేట్లు వేసి క్లోజ్ చేశారు. ఎవరూ బ్రిడ్జిపై నుంచి రాకపోకలు కొనసాగించవద్దని అధికారులు సూచించారు. జంట జలాశయాల నుంచి గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తుండటంతో మూసీకి వరద ప్రవాహం పెరిగిందన్నారు. వరద ప్రవాహం పెరుగుతుందని ముందుగానే బ్రిడ్జిని క్లోజ్ చేయాల్సి వచ్చిందన్నారు. ఈ మార్గం గుండా వెళ్లే వారు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇక జంట జలాశయాల విషయానికి వస్తే.. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్లకు వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఈ రెండు రిజర్వాయర్లు నిండుకుండలా మారిపోవడంతో అధికారులు ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రానికి భారీ వర్ష గండం పొంచి ఉంది. రాగల మూడు రోజులకు వాతవరణ పలు సూచనలు చేసింది. మంగళవారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. మరికొన్ని ప్రాంతాల్లో ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే ఛాన్స్ ఉందన్నారు. హైదరాబాద్ నగరంలో కూడా కుండపోతగా వర్షం కురవడంతో జంట జలాశయాలకు వరద పోటెత్తుతోంది. ఈ క్రమంలో.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలకు ఏవైనా సమస్యలు ఏర్పడినప్పుడు జీహెచ్ఎంసీలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నంబర్ 040-21111111 ను సంప్రదించాలన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: సర్పంచ్ మర్రి తిరుపతిరావు



బోనకల్, జులై 26 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని అల్లపాడు గ్రామంలో గత 15 రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా గ్రామంలో విష జ్వరాలు ప్రబలకుండా, గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా గ్రామం మొత్తం బ్లీచింగ్ పౌడర్ చల్లించడం పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో పాడుబడ్డ ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు నిలువ ఉండకుండా ఉండాలని, వాడి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులను ఇంటి పరిసరాలలో ఉండకుండా చూసుకోవాలని, ఎవరి ఇళ్లలో వారు మురికి నీరు నిలవకుండా చూసుకోవాలని ప్రజలను చైతన్యం చేయటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మూడు టీములుగా ఏర్పడి గ్రామంలో వీధి వీధిన తిరుగుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, అంగన్వాడీ టీచర్స్ పద్మ ,హుస్సేన్ బీ ,గౌరమ్మ, ఆశా వర్కర్లు కళావతి, రత్నకుమారి ,ఐకెపి సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలు అందించే విధంగా కామినేని హాస్పిటల్ వారి బృందం చాలా కృషి చేస్తుంది: మునగనూరు కౌన్సిలర్ స్వాతి అమరేందర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 26 ప్రజాపాలన ప్రతినిధి: మునగనూరు వార్డ్ కార్యాలయంలో కామినేని హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మునుగనూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వేముల స్వాతి అమరేందర్ మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా కామినేని హాస్పిటల్ బృందం బిపి షుగర్ లాంటి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చూడాలని కామినేని హాస్పిటల్ యజమాన్యాన్ని ఆమె కోరారు. అదే కాకుండా దాదాపుగా రెండు మూడు వందల మందికి పైగా సేవలందించి వారికి టాబ్లెట్స్ మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది బిల్ కలెక్టర్ అర్చన మరియు దోమలపలి శివకుమార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులకు అండగా ఉంటా!



మధిర రూరల్ జులై 26 ప్రజాపాలన ప్రతినిధి మిషన్ భగీరథ కార్మికులకు నిరంతరం అండగా ఉంటానని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కరించిన సందర్భంగా మంగళవారం జిల్లా అధ్యక్షులు జిల్లేపల్లి బాబురావు ఆధ్వర్యంలో పలువురు కార్మికులు లింగాల కమల్ రాజును కలిసి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు సకాలంలో అందే విధంగా మిషన్ భగీరథ అధికారులు మరియు ఎల్ అండ్ టి ప్రతినిధులతో మాట్లాడి కార్మికులకు రావలసిన వేతనాలు ఇప్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు తెలంగాణలో తాగునీటికి సాగునీటికి ఎటువంటి ఇబ్బంది కలగకూడదు అనే ఉద్దేశంతో గొప్ప ఆలోచనతో మిషన్ భగీరథ మిషన్ కాకతీయ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. వాటిని ప్రజలకు అందజేసే విషయంలో మీరందరూ వారదులుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. మిషన్ భగీరథ టిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు జల్లేపల్లి బాబురావు మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కరించి అండగా నిలిచిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ జిల్లా నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

